# జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

సంపుటి : 01 సంచిక : 293, ఎడిటర్: మార్పు సాయి కుమార్ పేజిలు : 08, వెల రూ. 5రూ/ ఆదివారం -23 - ఫిబ్రవరి - 2025

Published From, Guntur : Circulatedat,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna,Kurnool ,Srikakulam, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad



విలేకరులు కావలెను

ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను.

అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు

సంప్రదించండి: 9398 15 6948


## రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ముగియాలంటే అదొక్కటే మార్గం



- మూడేళ్లు దాటిపోయినా కొనసాగుతున్న యుద్ధం
- యుద్ధం ఆగాలంటే జెలెన్ స్కీ, పుతిన్ కలవాలన్న ట్రంప్
- లక్షల చావులు ఆగాలంటే ఇద్దరూ కలిసి తీరాలని వ్యాఖ్య

## మహా కుంభమేళా శక్తిని ప్రపంచం మొత్తం కీర్తిస్తోంది



- కుంభమేళాలో 60 కోట్ల మంది భక్తుల పవిత్ర స్నానాలు... యోగి సర్కార్ అధికారిక ప్రకటన!
- పుణ్య స్నానమాచరించిన భక్తుల సంఖ్య 60 కోట్లు దాటిందన్న యూపీ సీఎం యోగి

## ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదంపై స్పందించిన రేవంత్ రెడ్డి, కేటీఆర్



- టన్నెల్ ప్రమాదంపై రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి
- సహాయక చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశం



## ప్రధాని మోదీ 2వ ముఖ్య కార్యదర్శిగా ఆర్బీఐ మాజీ గవర్నర్ శక్తికాంత దాస్ నియామకం

గతేడాది చివర్లో ఆర్బీఐ గవర్నర్ గా పదవీ విరమణ చేసిన శక్తికాంత దాస్

కీలక పదవి అప్పగించిన కేంద్రం

మోదీ ప్రధానిగా ఉన్నంత కాలం ముఖ్య కార్యదర్శిగా శక్తికాంత దాస్

ఢిల్లీ: గతేడాది డిసెంబరులో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) గవర్నర్ గా పదవీ విరమణ చేసిన శక్తికాంత దాస్ కు కీలకపదవి లభించింది. సీనియర్ ఐఏఎస్ అధికారి శక్తికాంత దాస్ ను ప్రధాని నరేంద్ర మోదీ 2వ ముఖ్య కార్యదర్శిగా నియమించారు. ఈ మేరకు కేంద్రం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ టర్మ్ లో మోదీ ప్రధాని పదవిలో ఎంతకాలం కొనసాగితే, శక్తికాంత దాస్ కూడా అంత కాలం పాటు ముఖ్య కార్యదర్శి పదవిలో కొనసాగుతారు. తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు ఆయన పదవీకాలంపై ఇదే నిబంధన వర్తిస్తుంది. శక్తికాంత దాస్ తాజా బాధ్యతలు చేపట్టిన రోజు నుంచి ఆయన నియామకం అధికారికంగా పరిగణనలోకి వస్తుంది. ప్రధాని మోదీ 2వ ముఖ్య కార్యదర్శిగా శక్తికాంత దాస్ నియామకానికి కేంద్ర క్యాబినెట్ నియామకాల కమిటీ ఆమోద ముద్ర వేసింది. ప్రధాని మోదీకి ఇప్పటికే ప్రమోద్ కుమార్ మిశ్రా ముఖ్య కార్యదర్శిగా వ్యవహరిస్తున్నారు.

## కుప్పకూలిన శ్రీశైలం ఎడమగట్టు కాలువ

# సొరంగం వాల్

### సొరంగం పనులలో 50మంది కార్మికులు!



### రేవంత్ రెడ్డికి నరేంద్ర మోదీ ఫోన్.. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదంపై ఆరా

ప్రమాదం వివరాలను ప్రధానికి వివరించిన ముఖ్యమంత్రి




అమరావతి : శ్రీశైలం ఎడమ గట్టు కాలువ సొరంగం పనులలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. ఐదేళ్ల సుదీర్ఘ విరామం తర్వాత తిరిగి ఇటీవల కాలంలో పనులను ప్రారంభించిన శ్రీశైలం ఎడమ గట్టు కాలువ సొరంగం పనులలో నేడు చోటు చేసుకున్న ప్రమాదంలో కార్మికులు సొరంగంలో చిక్కుకుపోయారు. సొరంగంలో పనిచేస్తున్న కార్మికుల మీద సొరంగం మార్గం వద్ద ఉన్న రిటైన్ వాల్ ఒక్కసారిగా మిగతా..2లో



## గ్రూప్-2 వాయిదాపై ఏపీపీఎస్సీకి ప్రభుత్వం లేఖ.. అభ్యర్థుల్లో ఉత్కంఠ

షెడ్యూల్ ప్రకారం నేడు(ఫిబ్రవరి 23, ఆదివారం) గ్రూప్-2 మెయిన్స్ పరీక్ష ఉంది

# బీసీలపై పెద్ద కుట్ర..

### బీఆర్ఎస్, బీజేపీలపై సీఎం రేవంత్ ఫైర్




- "తప్పు తప్పు అంటూ బీఆర్ఎస్, బీజేపీ అసత్య ప్రచారం
- ఎక్కడ తప్పు జరిగిందో చూపించాలంటూ ఆ పార్టీ నేతలకు సవాల్
- మోదీ బీసీ అని చెప్పుకుంటారు. 2011లో కాంగ్రెస్ చేసిన బీసీ సర్వే లెక్కలు బయట పెట్టాలి
- బండి సంజయ్‌కు ప్రేమ ఉంటే ఆ లెక్కలు బయట పెట్టండి.

### బీసీ రిజర్వేషన్ల కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తా

పో తా య ం ని

హైదరాబాద్: బీసీ రిజర్వేషన్ల కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తా.. దీన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత పార్టీ బీసీ నేతలదేనని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. శనివారం ఆయన బీసీ నేతలతో కీలక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. "తప్పు తప్పు అంటూ బీఆర్ఎస్, బీజేపీ అసత్య ప్రచారం చేస్తున్నాయి.. ఎక్కడ తప్పు జరిగిందో చూపించాలంటూ ఆ పార్టీ నేతలకు సవాల్ విసిరారు. "రాష్ట్ర పార్టీ నేతలకు బీసీ కులగణనపై అవగాహన చేసుకోవాలి. ప్రతిపక్షాల ఉచ్చులో పడొద్దు. బీసీలు మౌనంగా ఉంటే మీకే నష్టం. బీసీలు నిలదీస్తే.. తమ పదవులు బీజేపీ, బీఆర్ఎస్‌లో రెండు వర్గాల వారు కుట్ర చేస్తున్నారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి కొస్తే కులగణన చేస్తామని రాహుల్ గాంధీ మాటిచ్చారు. బలహీన వర్గాలు ముందుకొచ్చి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయి. మా నాయకుడు ఇచ్చిన మాటను మిగతా..2లో



## రాహుల్ గాంధీ ఆశయం మేరకే...!

- బీసీ కులగణనపై రేవంత్ రెడ్డి
- బీసీ కులగణన సర్వేపై అనుమానాల నివృత్తి
- రేవంత్ రెడ్డి మీడియా సమావేశం
- కులగణన చారిత్రాత్మకమైన నిర్ణయమన్న ముఖ్యమంత్రి
- కులగణన విషయంలో తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని వెల్లడి



## చంద్రబాబు జుట్టు ప్రధాని మోదీ చేతిలో ఉంది రేవంత్ జుట్టు చంద్రబాబు చేతిలో ఉంది

: నిజామాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జుట్టు చంద్ర బాబు చేతిలో ఉంది.. చంద్రబాబు జుట్టు ప్రధాని మోదీ చేతిలో ఉందన్నారు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత. రేవంత్ రెడ్డి లాంటి ముఖ్యమంత్రి ఉండటం తెలంగాణ ప్రజలు చేసుకున్న దురదృష్టం అని సంచలన వ్యాఖ్యలు చేశారు. మిగతా..2లో

## సీఎం రేవంత్ సవాల్‌ను స్వీకరిస్తున్నా



- ఎమ్మెల్సీ ఎన్నికల్లో మూడు స్థానాలు గెలుస్తాం
- హామీలు అమలుకు ప్రణాళిక, కార్యాచరణ ప్రకటిస్తే చర్చకు సిద్ధమా
- ఏ ఒక్క హామీకి కనీసం కార్యచరణ కూడా లేదు
- చర్చకు రమ్మనడం హాస్యాస్పదం

నిజామాబాద్: ఎమ్మెల్సీ ఎన్నికల్లో మూడు స్థానాలు గెలుస్తామని.. సీఎం రేవంత్ సవాల్‌ను స్వీకరిస్తున్నానని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. హామీలు అమలుకు ప్రణాళిక, కార్యాచరణ ప్రకటిస్తే చర్చకు సిద్ధమన్నారు. ఏ ఒక్క హామీకి కనీసం మిగతా..2లో

## కాగ్ రిపోర్ట్ సైతం..?

ఢిల్లీ రాష్ట్రంలో కొత్తగా ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత తొలిసారి అసెంబ్లీ సమావేశం

ఈ నెల 24వ తేదీన అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలు

24వ తేదీన ఎమ్మెల్యేల ప్రమాణ స్వీకారంతో పాటు, అదే తేదీ మధ్యాహ్నం 2 గంటలకు స్పీకర్ ఎన్నిక

## ఢిల్లీ అసెంబ్లీ సమావేశాలకు

# రంగం సిద్ధం..



ఢిల్లీ: ఢిల్లీ రాష్ట్రంలో కొత్తగా ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత తొలిసారి అసెంబ్లీ సమావేశం కానుంది. ఈ నెల 24వ తేదీన అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఫిబ్రవరి 24,25,27 వ తేదీల్లో ఢిల్లీ అసెంబ్లీ సమావేశాలు జరుగనున్నాయి. 24వ తేదీన ఎమ్మెల్యేల ప్రమాణ స్వీకారంతో పాటు, అదే తేదీ మధ్యాహ్నం 2 గంటలకు స్పీకర్ ఎన్నిక జరుగనుంది. 25వ తేదీన లెఫ్టినెంట్ గవర్నర్ అసెంబ్లీలో ప్రసంగం ఉటుంది. ఇక 27వ తేదీ గవర్నర్ ప్రసంగంపై ధన్యవాద తీర్మానం చర్చ జరుగనుంది. మరొకవైపు 25వ తేదీన ఆమ్ ఆద్మీ పార్టీ(ఆప్) ప్రభుత్వంలో పెండింగ్ లో ఉంచిన కాగ్ రిపోర్ట్ ను సైతం అసెంబ్లీలో ప్రవేశపెట్టే అవకాశం ఉంది. మిగతా..2లో



## మహిళల రక్షణ కోసం ప్రత్యేక యాప్

- డీజీపీ, ఇతర పోలీస్ ఉన్నతాధికారులతో హోంమంత్రి అనిత సమీక్ష
- మార్చి 8న మహిళా రక్షణ కోసం ప్రత్యేక యాప్ ఏర్పాటుకు చర్యలు
- హోంమంత్రి అనితను కలిసిన సాయి సాధన చిట్ ఫండ్ బాధితులు
- సాయి సాధన చిట్ ఫండ్ కేసు దర్యాప్తునకు సిట్ ఏర్పాటు

## మహా కుంభమేళా శక్తిని ప్రపంచం మొత్తం కీర్తిస్తోంది

కుంభమేళా: ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాలో భాగంగా త్రివేణి సంగమంలో ఇప్పటివరకు పుణ్య స్నానమాచరించిన భక్తుల సంఖ్య 60 కోట్లు దాటినట్లు యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ తెలిపారు. మహాకుంభమేళ శక్తిని ప్రపంచం మొత్తం కీర్తిస్తోందని చెప్పారు. ఇది ఇష్టంలేని కొందరు అపఖ్యాతి పాల్జేసేందుకు ప్రయత్నిస్తున్నారని దుయ్యబట్టారు. మహాశివరాత్రి నాటికి 60 కోట్ల మంది పవిత్ర స్నానాలు ఆచరిస్తారని ముందు అనుకున్నట్లు యోగి తెలిపారు. కానీ దానికి ముందే అంచనాలకు మించి భక్తులు హాజరయ్యారని పేర్కొన్నారు. కాగా, గత నెల 13న ప్రారంభమైన ఆ ఆధ్యాత్మిక కార్యక్రమం మరో నాలుగు రోజులు మాత్రమే జరగనుంది. దీంతో భక్తులు పెద్ద సంఖ్యలో తరలివెళుతున్నారు. ఇక ఆఖరి రోజైన మహాశివరాత్రి (26న) నాడు ఇంకా భారీ మొత్తంలో భక్తులు వస్తారని యూపీ అధికారులు అంచనా వేస్తున్నారు.

## రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ముగియాలంటే అదొక్కటే మార్గర్

అమెరికా: ఉక్రెయిన్-రష్యా యుద్ధం మూడేళ్లు దాటినా ఇంకా కొనసాగుతూనే ఉంది. ఈ యుద్ధంలో ఉక్రెయిన్ భారీగా నష్టపోయింది. ఎంతో అందంగా ఉండే ఉక్రెయిన్ శ్మశానాన్ని తలపిస్తోంది. ఈ నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. యుద్ధం ఆగిపోవాలంటే ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ కలవాల్సిన అవసరం ఉందని చెప్పారు. లక్షలాది మంది ప్రజల చావులు ఆగాలంటే వారు తప్పక కలిసి తీరాలని అన్నారు. తమతో ఉక్రెయిన్ చేసుకున్న ఒప్పందం ప్రకారం ఖనిజ నిక్షేపాల్లో అమెరికాకు వాటా ఇచ్చేందుకు ఉక్రెయిన్ అంగీకారం తెలిపే అవకాశం ఉందని ట్రంప్ చెప్పారు. యుద్ధం మొదలైనప్పటి నుంచి ఉక్రెయిన్ కు అమెరికా భారీగా ఆయుధ, ఆర్థికసాయం అందించిందని తెలిపారు. బైడెన్ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు ఉక్రెయిన్ కు అమెరికా పెద్ద మొత్తంలో నిధులు కేటాయించిందని చెప్పారు. ఒప్పందంలో భాగంగా ఉక్రెయిన్ తన వద్ద ఉన్న సహజ వనరులను అమెరికా కంపెనీలకు అందించాలని కోరారు. ఈ ఒప్పందానికి జెలెన్ స్కీ సానుకూలంగా స్పందించారని కూడా చెప్పారు.

## పంజాబ్‌లో విడ్డూరం...

## ఉనికిలో లేని శాఖకు 20 నెలలుగా మంత్రిగా ఉన్న కుల్దీప్‌సింగ్

పంజాబ్: పంజాబ్‌లో ఆసక్తికర అంశం ఆలస్యంగా వెలుగు చూసింది. ఉనికిలో లేని ఒక శాఖకు పంజాబ్‌లో ఓ మంత్రి సుమారు 20 నెలల పాటు బాధ్యతలు నిర్వర్తించారు. దీనిని సవరించేందుకు పంజాబ్ ప్రభుత్వం తాజాగా గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. దీంతో విషయం వెలుగులోకి వచ్చింది. పంజాబ్‌లో 2022 మార్చిలో భగవంత్ మాన్ నేతృత్వంలో ఆమ్ ఆద్మీ ప్రభుత్వం ఏర్పడింది. మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణలో భాగంగా 2023 మే నెలలో కుల్దీప్‌సింగ్ ధలివాల్‌కు రెండు శాఖలు కేటాయించారు. ఒకటి ఎన్నారై వ్యవహారాలు, రెండోది అడ్మినిస్ట్రేటివ్ రిఫార్మ్స్ డిపార్ట్ మెంట్. 2024 చివరలో మరోసారి పునర్వ్యవస్థీకరణ జరిగింది. ఆ మేరకు ప్రభుత్వం నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. అయితే, దీనిని తాజాగా సవరించింది. కుల్దీప్‌సింగ్‌కు కేటాయించిన అడ్మినిస్ట్రేటివ్ రిఫార్మ్స్ శాఖ ఉనికిలో లేకపోవడం వల్ల సెప్టెంబర్‌లో ఇచ్చిన నోటిఫికేషన్‌లో మార్పులు చేస్తున్నట్లు అందులో పేర్కొంది. లేని శాఖకు కుల్దీప్‌సింగ్ మంత్రిగా ఉన్న వ్యవహారంపై బీజేపీ విమర్శలు గుప్పించింది. పంజాబ్‌లో పాలనను ఆమ్ ఆద్మీ ప్రభుత్వం జోక్‌గా మార్చివేసిందని విమర్శించింది. ఉనికిలో లేని శాఖకు మంత్రిగా 20 నెలలు ఉండటం విడ్డూరమని ఆగ్రహం వ్యక్తం చేసింది. లేని శాఖను ఒక మంత్రి నిర్వహిస్తున్నారనే విషయం ముఖ్యమంత్రికి తెలియదంటే పాలన ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చని విమర్శించింది.

## ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదంపై
## స్పందించిన రేవంత్ రెడ్డి, కేటీఆర్

హైదరాబాద్: ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. టన్నెల్ పైకప్పు కూలిన ఘటనపై ముఖ్యమంత్రి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వెంటనే సహాయక చర్యలు చేపట్టాలని నాగర్‌కర్నూలు జిల్లా కలెక్టర్, ఎస్పీ, అగ్నిమాపక శాఖ, హైడ్రా, నీటిపారుదల శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. విషయం తెలుసుకున్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెంటనే ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా ఘటనాస్థలికి చేరుకున్నారు. మంత్రి సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి వెంట నీటిపారుదల శాఖ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్, అధికారులు ఉన్నారు. ప్రమాద ఘటనపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదానికి సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ లోపల చిక్కుకున్న కార్మికులను సురక్షితంగా బయటకు తీసుకురావాలన్నారు. గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించాలని స్పష్టం చేశారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదానికి పూర్తి బాధ్యత రేవంత్ రెడ్డిదేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. సుంకిశాల ఘటన మరువక ముందే మరో దుర్ఘటన జరగడం ప్రభుత్వ వైఫల్యమే అన్నారు. టన్నెల్‌లో చిక్కుకున్న వారి కోసం సహాయక చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌పై పారదర్శకంగా విచారణ జరిపించాలని అన్నారు.

## చేనేత వస్త్రాల విక్రయానికి ఆప్కో
## కోఆప్టెక్స్ మధ్య కీలక ఒప్పందం

అమరావతి: చేనేత వస్త్రాల మార్కెటింగ్ రంగంలో ఒక ముఖ్యమైన ఒప్పందం జరిగింది. ఆంధ్రప్రదేశ్ మరియు తమిళనాడు రాష్ట్రాలకు చెందిన ఆప్కో, కో-ఆప్టెక్స్ సంస్థలు తమ షోరూమ్‌లలో ఇరు రాష్ట్రాల చేనేత వస్త్రాలను విక్రయించడానికి ఒక అవగాహనకు వచ్చాయి. ఈ సంవత్సరం రూ.9.20 కోట్ల విలువైన వస్త్రాలను విక్రయించాలని ఆప్కో, కో-ఆప్టెక్స్ లక్ష్యంగా పెట్టుకున్నాయి. విజయవాడలోని ఒక ప్రైవేటు హోటల్‌లో శుక్రవారం జరిగిన బయ్యర్, సెల్లార్ మీట్‌లో రెండు రాష్ట్రాల చేనేత, జౌళి శాఖల మంత్రులు ఎస్. సవిత, ఆర్. గాంధీ సమక్షంలో ఆప్కో ఎండీ పావన మూర్తి, కో-ఆప్టెక్స్ ఎండీ దీపక్ జాకబ్ ఈ ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. తిరుచ్చి, మధురై, ఈరోడ్, సేలం ప్రాంతాలకు చెందిన పలు సంస్థలతో పాటు, ఆంధ్రప్రదేశ్‌లోని కొన్ని సంస్థలతో ప్రభుత్వాలు ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. ఈ ఒప్పందం ద్వారా తమిళనాడు చేనేత వస్త్రాలను ఆప్కో మరియు ఇతర వ్యాపార సంస్థలలో విక్రయిస్తారు. అదేవిధంగా, ఆంధ్రప్రదేశ్ చేనేత వస్త్రాలను కో-ఆప్టెక్స్ షోరూమ్‌లతో పాటు తమిళనాడులోని వివిధ వస్త్ర దుకాణాలలో విక్రయిస్తారు. ఈ ఒప్పందం ఆంధ్రప్రదేశ్‌లోని చేనేత కార్మికులకు ఎంతో ప్రయోజనం చేకూరుస్తుందని మంత్రి సవిత అన్నారు. ఈ కార్యక్రమం అనంతరం, తమిళనాడు ప్రభుత్వం ఏర్పాటు చేసిన క్రయవిక్రేతల సదస్సును మంత్రి సవిత ప్రారంభించి చేనేత వస్త్రాల స్టాళ్లను పరిశీలించారు.

## గ్రూప్-2 వాయిదాపై ఏపీపీఎస్సీకి
## ప్రభుత్వం లేఖ.. అభ్యర్థుల్లో ఉత్కంఠ

విజయవాడ: గ్రూప్ 2 అభ్యర్థుల్లో అయోమయం నెలకొంది. మెయిన్స్ పరీక్ష ఉంటుందా? ఉండదా? అనే గందరగోళం నెలకొంది. అందుకు ఏపీ ప్రభుత్వం చేసిన పనే కారణం. మెయిన్స్ పరీక్షలను వాయిదా వేయాలంటూ APPSC సెక్రటరీకి లేఖ రాసింది. అయితే స్వయంగా ప్రభుత్వమే లేఖ రాసినా బోర్డు నుంచి ఇంతదాకా స్పందన లేదు. షెడ్యూల్ ప్రకారం నేడు(ఫిబ్రవరి 23, ఆదివారం) గ్రూప్-2 మెయిన్స్ పరీక్ష ఉంది. రోస్టర్ తప్పులను సరి చేయకుండా పరీక్ష నిర్వహణపై అభ్యర్థులు ఆందోళన బాట పట్టిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ప్రభుత్వం దిగొచ్చింది. ఆ పరీక్షను వాయిదా వేయాలంటూ శనివారం ఏపీ ప్రభుత్వం ఏపీపీఎస్సీకి లేఖ రాసింది. మార్చి 11న రోస్టర్ అంశంపై కోర్టులో విచారణ జరగాల్సి ఉంది. అఫిడవిట్ వేసేందుకు సమయం ఉంది కాబట్టి అప్పటిదాకా పరీక్షలు వాయిదా వేయాలని లేఖలో ఏపీ ప్రభుత్వం కోరింది. అయితే.. మరోపక్క మెయిన్స్ వాయిదా పడింది అంటూ వస్తున్న కథనాలను ఇంతకుముందు బోర్డు కొట్టిపారేసింది. యధావిధిగా నేడు(23 ఫిబ్రవరి) పరీక్ష జరుగుతుందని చెప్పింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వ విజ్ఞప్తిని బోర్డు పరిగణనలోకి తీసుకుంటుందా? ఏం జరగనుందా? అనే ఉత్కంఠ నెలకొంది.

చట్టరీత్యా చర్యలు తప్పవు

పలు సామాజిక మాధ్యమాల ద్వారా గ్రూప్ -2 మెయిన్స్ పరీక్షలు వాయిదా అని సర్కులేట్ అవుతున్న వార్త అవాస్తవం. ఏపీపీఎస్సీ నుండి అందిన సమాచారం మేరకు గ్రూప్ -2 పరీక్షలు యథావిధిగా జరుగుతాయి. తప్పుడు సమాచారం వ్యాప్తి చేస్తే చట్ట రీత్యా చర్యలు తీసుకుంటాం.

## ఎస్ఎల్బీసీ టన్నెల్ ప్రమాదం ఎలా జరిగిందో
## చెప్పిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



హైదరాబాద్: ఎస్ఎల్బీసీ టన్నెల్ ప్రమాదంపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పందించారు. ప్రమాద ఘటన సమాచారం అందుకున్న వెంటనే ఆయన హెలికాప్టర్ లో టన్నెల్ వద్దకు చేరుకున్నారు. సహాయక చర్యలను స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. ఈ సందర్భంగా టన్నెల్ కూలిపోయిన ప్రదేశంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఉదయం 8 గంటలకు కార్మికులు సొరంగం లోపలికి వెళ్లారని, ఉదయం 8.30 గంటలకు బోరింగ్ మెషీన్ ను ఆన్ చేశారని ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. 20 మీటర్లు డ్రిల్లింగ్ చేయగానే టన్నెల్ లోకి నీళు లీక్ అయ్యాయని వివరించారు. టన్నెల్ లో ఒకవైపు నుంచి నీరు లీక్ కావడంతో మట్టి కుంగిపోయిందని తెలిపారు. బోరింగ్ మెషీన్ ఆపరేటర్ ప్రమాదాన్ని ముందే పసిగట్టాడని, దాంతో బోరింగ్ మెషీన్ వెనకున్న 42 మంది కార్మికులను బయటికి పంపించివేశారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. బోరింగ్ మెషీన్ కు ముందున్న 8 మంది బయటికి రాలేక టన్నెల్ లోపల చిక్కుకున్నారని తెలిపారు. వారిలో ఇద్దరు విదేశీ ఇంజినీర్లు, ఇద్దరు మెషీన్ ఆపరేటర్లు, నలుగురు కార్మికులు ఉన్నారని పేర్కొన్నారు. విదేశీ ఇంజినీర్లు మినహా మిగిలిన వారు యూపీ, ఝార్ఖండ్ కు చెందిన వారు అని వివరించారు. సొరంగంలో చిక్కుకున్న 8 మందిని ప్రాణాలతో కాపాడేందుకు సర్వశక్తులా కృషి చేస్తున్నామని అన్నారు. 14 కిలోమీటర్ల లోపల ఉన్నందున సహాయ చర్యలు క్లిష్టంగా మారాయని తెలిపారు. ఇలాంటి ఆపరేషన్స్ లో నిపుణలైన ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందిని తీసుకువస్తామని ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

# కుప్పకూలిన శ్రీశైలం ఎడమగట్టు కాలువ సొరంగం వాల్

మొదటి పేజి తరువాయి




ఒక్కసారిగా కుప్పకూలడంతో కూలీలు టన్నెల్లో చిక్కుకుపోయారు. శ్రీశైలం ఎడమ గట్టు కాలువ సొరంగం పనులలో కుప్పకూలిన రిటైన్ వాల్ ఈ దుర్ఘటనలో పలువురు కూలీలకు గాయాలు కాగా మరి కొంత మంది సిబ్బంది సొరంగంలోనే ఇరుక్కుపోయారు.నాగర్ కర్నూల్ జిల్లా దోమలపెంట సమీపంలో ఎస్ ఎల్ బి సి ఎడమ సొరంగం 14 వ కిలోమీటర్ల వద్ద ఈ ఘోర ప్రమాదం చోటుచేసుకుంది .రిటైన్ వాల్ కుప్పకూలడంతో సొరంగ మార్గం వద్ద సుమారు మూడు కిలోమీటర్ల మేర పైకప్పు కుంగింది. ప్రమాద సమయంలో సొరంగంలో 50 మంది కార్మికులు ఈ ప్రమాదం జరిగిన సమయంలో 50 మంది కార్మికులు ఉన్నట్లుగా తెలుస్తుంది. ప్రస్తుతం అధికారులు అక్కడ సహాయ చర్యలు చేపట్టారు. ప్రమాద స్థలాన్ని పరిశీలిస్తున్నారు. నల్గొండ జిల్లాకు సాగునీటిని తాగు నీటిని అందించడం కోసం శ్రీశైలం ఎడమ గట్టు కాలువ సొరంగం ప్రాజెక్టును రూపొందించారు. శ్రీశైలం జలాశయం నుండి నల్గొండ జిల్లాకు 30 టీఎంసీల నీటిని తరలించాలి అన్నది ఈ ప్రాజెక్టు యొక్క ముఖ్య ఉద్దేశం. గతంలో వైఎస్సార్ హయాంలో పరిపాలనా అనుమతులు గతంలో ఈ ప్రాజెక్టుకు వైఎస్ఆర్ ప్రభుత్వం 2200 కోట్ల రూపాయలతో పరిపాలన అనుమతులను ఇచ్చింది. 1925 కోట్ల రూపాయలతో దీనిని 60 నెలలలో పూర్తి చేయాలని ఓ నిర్మాణ సంస్థకు పనులకు కూడా ఒప్పుకుంది. అయితే గతంలో టన్నెల్ బోరింగ్ మిషన్ తో సొరంగం తవ్వకం చేపట్టగా సాంకేతిక సమస్యలు. వరద సమస్యలు వచ్చి పనులు ఆగుతూ వచ్చాయి. %ూశీషవతీవం దీఎ వాశీస్త్రశీ% చాలా కాలం తర్వాత పనులు ప్రారంభం .. కానీ ప్రమాదం ఆ తర్వాత నిధుల కేటాయింపు జరగకపోవడం, టన్నెల్ బోరింగ్ మిషన్ మరమ్మతులకు గురవడం వంటి కారణాలతో ప్రాజెక్టు పనులు మూలనపడ్డాయి. 2019 డిసెంబర్ నుంచి ఇంతకాలం వరకు ప్రాజెక్టు పనులు కొనసాగలేదు. అయితే ఇటీవల నల్గొండ మంత్రుల చొరవతో సొరంగం పనులు ఈ మధ్యనే మళ్లీ ప్రారంభమయ్యాయి. ఇక ఈ సమయంలోనే మరొక ఘోర ప్రమాదం చోటు చేసుకోవడం గమనార్హం.

## రేవంత్ రెడ్డికి నరేంద్ర మోదీ ఫోన్.. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదంపై ఆరా

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఫోన్ చేశారు. నాగర్‌కర్నూలు జిల్లా దోమలపెంట సమీపంలో ఎస్ఎల్‌బీసీ పనులు జరుగుతుండగా టన్నెల్‌లో ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో పలువురు కార్మికులు గాయపడ్డారు. మరికొందరు అందులోనే చిక్కుకుపోయారు. ఈ నేపథ్యంలో ప్రధానమంత్రి ముఖ్యమంత్రికి ఫోన్ చేసి వివరాలు అడిగారు. ఎస్-ఎల్‌బీసీ ప్రమాద ఘటనపై ప్రధాన మంత్రి ఆరా తీశారు. ఈ ప్రమాదం గురించిన పూర్తి వివరాలను రేవంత్ రెడ్డి వివరించారు. టన్నెల్‌లో చిక్కుకున్న ఎనిమిది మందిని సురక్షితంగా బయటకు తీసుకువచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు ప్రధాని దృష్టికి తీసుకు వెళ్లారు. మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావులు దగ్గర ఉండి పరిస్థితులను సమీక్షిస్తున్నారని వెల్లడించారు. ప్రమాదం నేపథ్యంలో అన్ని విధాలా సహకరిస్తామని ప్రధాన మంత్రి హామీ ఇచ్చారు. మరోవైపు, మూడు ఎన్డీఆర్ఎఫ్ బృందాలు ప్రమాద ఘటనాస్థలికి చేరుకున్నాయి. విజయవాడ నుంచి రెండు, హైదరాబాద్ నుంచి ఒక బృందం చేరుకుంది. టన్నెల్‌లో చిక్కుకున్న వారిలో ఇద్దరు ఇంజినీర్లు, ఇద్దరు ఆపరేటర్లు, నలుగురు కూలీలు ఉన్నారు.

# బీసీలపై పెద్ద కుట్ర..

మొదటి పేజి తరువాయి

"రాష్ట్ర పార్టీ నేతలకు బీసీ కులగణనపై అవగాహన చేసుకోవాలి. ప్రతిపక్షాల ఉచ్చులో పడొద్దు. బీసీలు మౌనంగా ఉంటే మీకే నష్టం. బీసీలు నిలదీస్తే.. తమ పదవులు పోతాయని బీజేపీ, బీఆర్ఎస్‌లో రెండు వర్గాల వారు కుట్ర చేస్తున్నారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి కొస్తే కులగణన చేస్తామని రాహుల్ గాంధీ మాటిచ్చారు. బలహీన వర్గాలు ముందుకొచ్చి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయి. మా నాయకుడు ఇచ్చిన మాటను నిలబెట్టాలని బీసీ కులగణన చేశాం" అని రేవంత్ చెప్పారు.

"కేసీఆర్ ఒక్క రోజులో సర్వే చేసి కాకి లెక్కలు చెప్పారు. ఆ వివరాలు బయటకు చెప్పకుండా దాచి పెట్టుకున్నారు. రాజకీయాలకు ఆ వివరాలను కేసీఆర్ వినియోగించుకున్నారు. కానీ మేము అలా చేయలేదు. ప్లానింగ్ విభాగాన్ని నోడల్ ఏజెన్సీగా పెట్టుకుని సర్వే చేశాం. కేసీఆర్ చేసిన సమగ్ర సర్వే తప్పుడు సర్వే. ఎస్సీల్లో 56 కులాలు ఉంటే 86 కులాలుగా సమగ్ర కుటుంబ సర్వేలో చూపించారు. మేము చేసిన సర్వేను కొందరు తప్పుపడుతున్నారు. ఎక్కడ తప్పు ఉందో చెప్పండి. బీఆర్ఎస్, బీజేపీ కోర్టుల్లో కేసులు వేసి కులగణన ప్రక్రియను నిర్వీర్యం చేసే ప్రమాదం ఉంటుంది. వారికి ఆ అవకాశం ఇవ్వకుండా జాగ్రత్తగా సర్వే చేశాం

మోదీ బీసీ అని చెప్పుకుంటారు. 2011లో కాంగ్రెస్ చేసిన బీసీ సర్వే లెక్కలు బయట పెట్టాలి. బండి సంజయ్‌కు ప్రేమ ఉంటే ఆ లెక్కలు బయట పెట్టండి. బీసీలకు వాటా ఇవ్వాల్సి వస్తుందని బయట పెట్టడం లేదు. ప్రతీ రాష్ట్రంలో ఈ డిమాండ్ వస్తే దేశం మొత్తం చేయాల్సి వస్తుంది. బీసీల లెక్క తేలితే బీజేపీలో అధికారం చెలాయించే ఒకటి రెండు సామాజిక వర్గాలకు ఇబ్బంది అవుతుంది. కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు ఇప్పటి వరకు వారి వివరాలు నమోదు చేసుకోలేదు. 50 శాతం ప్రజలు, అర శాతం ఉన్న వాళ్లను ప్రశ్నిస్తారని వాళ్ల భయం. అందుకే బీసీల సర్వేకు వారు సహకరించడం లేదు. కేసిఆర్ నాలుగు కేటగిరీల్లో లెక్కలు తీస్తే మేము ఐదు కేటగిరీల్లో వివరాలు తీశాం" అని రేవంత్ పేర్కొన్నారు.

"తప్పుడు లెక్కలు అని తప్పుడు మాట్లాడొద్దు. ఎక్కడ తప్పు జరిగిందో చెప్పండి. మేము పారదర్శకంగా సర్వే చేశాం. ఇది చరిత్రలో నిలిచి పోతుంది. మేము చేసిన సర్వే దేశానికే ఆదర్శం. సర్వే లెక్కలు బయట పెట్టొద్దని నా మీద కొందరు ఒత్తిడి కూడా తెచ్చారు. అయినా నేను పట్టించుకోలేదు. మన లెక్కలు తప్పని కొందరు తప్పుడు ప్రచారం చేస్తే మన వాళ్ళు మౌనంగా ఉండటం సరికాదు. రాహుల్ గాంధీ బీసీ కులగణనకు డిమాండ్ చేస్తే మోదీకి నష్టం. మోదీ పదవి పోతే బండి సంజయ్, కిషన్ రెడ్డి పదవులు పోతాయి. కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు, బండి సంజయ్, కిషన్ రెడ్డి సర్వే తప్పు అనడం కాదు. ఎక్కడ తప్పు ఉందో చూపించండి. ఇదంతా బీసీలపై జరుగుతున్న పెద్ద కుట్ర. సర్వే లెక్కల ప్రకారం ఎలా న్యాయం చేయాలని నేను ఆలోచిస్తున్నా"

సెకండ్ ఫేజ్ సర్వే పూర్తి అయిన తర్వాత దీనికి చట్టబద్ధత కల్పిస్తాం. కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు జనాభా లెక్కలలోనే లేరు. వారి ఇంటి ముందు మేలుకొలుపు డప్పు కొట్టండి. లెక్కలు చెప్పకుండా ఫామ్ హౌస్ లో పన్నోడు మంచోడు. మీ లెక్కలు తీసిన నేను మంచోడిని కాదా. మీరు కూడా నన్ను విలన్‌గా చూస్తే ఎలా?. అసెంబ్లీలో సర్వేకు చట్టబద్ధత కల్పించే వరకే నా బాధ్యత.. దాన్ని ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ఇక బీసీల మీదే ఉంది. బీజేపీకి నా డిమాండ్. కేంద్రం చేసే జనగణనలో కుల గణన చేయండి. నేను చెప్పిన లెక్కలు తప్పని తేల్చండి. మార్చి 10 వరకు అన్ని కుల సంఘాల సమావేశాలు పెట్టుకోండి. తీర్మానాలు చేయండి. బీసీల లెక్కలు మోదీ వద్దంటున్నారు కాబట్టే.. బండి సంజయ్ వద్దు అంటున్నారు.

"మనం చేసిన సర్వేకు ప్రజామోదం కూడా ముఖ్యం. అన్ని సామాజిక వర్గాల సమావేశాలు పెట్టి తీర్మానాలు చేయండి. యూనివర్సిటీల్లో విద్యార్థులు సెమినార్ లు నిర్వహించండి. బలహీన వర్గాలకు ఇదే భగవద్గీత, ఇదే ఖురాన్, ఇదే బైబిల్. ఇంతకంటే మించిన పాలసీ డాక్యుమెంట్ ఏది లేదు." అని రేవంత్ పేర్కొన్నారు.



## రాహుల్ గాంధీ ఆశయం మేరకే...!...
## బీసీ కులగణనపై రేవంత్ రెడ్డి



హైదరాబాద్: బీసీ కులగణన ఒక సాహసోపేత నిర్ణయమని, రాహుల్ గాంధీ ఆశయం మేరకే సమగ్ర కులగణన చేపట్టామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. బీసీ కులగణన సర్వేపై అనుమానాల నివృత్తిపై ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, కులగణన చేపట్టడం ద్వారా తమ ప్రభుత్వం చారిత్రాత్మకమైన నిర్ణయం తీసుకుందని అన్నారు. కులగణన విషయంలో భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందన్నారు. రాహుల్ గాంధీ సుమారు 25 రోజుల పాటు తెలంగాణలో పాదయాత్ర చేశారని, సోనియా గాంధీ ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని తెలంగాణను ఇచ్చారని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. రాహుల్ గాంధీ మాట ఇచ్చిన తర్వాతే ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇచ్చారని ఆయన పేర్కొన్నారు. త్రికరణ శుద్ధిగా లెక్కలు తేల్చామని, వందేళ్లలో జరగని దానిని 100 శాతం సరైన లెక్కలను తేల్చామని ఆయన అన్నారు. ఈ సర్వే పూర్తి పారదర్శకంగా జరిగిందని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వంలోని 15 శాఖలకు చెందిన అధికారుల ద్వారా, మొత్తం 8 పేజీలతో ఇంటి యజమాని ఇచ్చిన సమాచారాన్ని సేకరించామని తెలిపారు. సుమారు కోటీ పన్నెండు లక్షల కుటుంబాలు కులగణన సర్వేలో పాల్గొన్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. న్యాయపరంగా, చట్టపరంగా, నిబంధనలకు లోబడి సర్వే చేసినట్లు చెప్పారు. 96.9 శాతం మంది సర్వేలో పాల్గొనగా, 3.1 శాతం మంది పాల్గొనలేదని తెలిపారు. కొంతమంది నాయకులు కులగణనకు దూరంగా ఉన్నారని విమర్శించారు. గత బీఆర్ఎస్ హయాంలో చేసిన సమగ్ర కుటుంబ సర్వేలో నాలుగు విభాగాలుగా జనాభా శాతాన్ని చెప్పగా, తాజా సర్వేలో 5 విభాగాలు ఉన్నట్లు చెప్పారు. ముస్లింలలోని ఓబీసీలను నాడు ప్రత్యేకంగా చెప్పలేదని ఆయన వెల్లడించారు. దేశవ్యాప్తంగా కులగణన చేయాల్సిన అవశ్యకత ఉందని ముఖ్యమంత్రి అన్నారు. రాహుల్ గాంధీ ప్రధాని అయితే అన్ని రాష్ట్రాల్లో కులగణన జరుగుతుందని జోస్యం చెప్పారు. కులగణన జరగకపోతే బీసీలు నష్టపోతారని హెచ్చరించారు. మంచి చేసిన తనను రాళ్లతో కొడతామంటే నష్టపోయేది బీసీలే అన్నారు. బీసీ జనాభా ప్రకారం వారికి అవకాశం కల్పించేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. కులగణనకు చట్టబద్ధత కల్పిస్తామని తెలిపారు. "బీసీ మిత్రులకు నా విజ్ఞప్తి. మీ కోసం నేను నా శక్తి మేరకు సాహసం చేశా. దీనిని సొంతం చేసుకోవాల్సిన బాధ్యత మీదే" అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

## సీఎం రేవంత్ సవాల్‌ను స్వీకరిస్తున్నా

మొదటి పేజి తరువాయి

ఏ ఒక్క హామీకి కనీసం కార్యచరణ కూడా లేదు. చర్చకు రమ్మనడం హాస్యాస్పదం. దేనికి చర్చకు రావాలో సీఎం రేవంత్ స్పష్టం చేయాలని కిషన్‌రెడ్డి అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆలోచించి ఓటేయాలి. బీజేపీని ఆదరించాలి. బీఆర్ఎస్ పాలనలో శాసన మండలి ప్రాధాన్యత తగ్గింది. ఎన్నికల్లో పసుపు బోర్డు ప్రభావం ఉంటుంది. కులగణనకు బీజేపీ వ్యతిరేకం కాదు. రిజర్వేషన్‌లను స్వాగతిస్తాం. ముస్లింలను బీసీ జాబితాలో చేరిస్తే వ్యతిరేకిస్తాం. బీజేపీ తో బీఆర్ఎస్‌కు ఎలాంటి సంబంధాలు లేవు. కాంగ్రెస్‌తో కలిసేందుకు బీఆర్ఎస్ ప్రయత్నిస్తోంది. గతంలో అనేక సార్లు బీఆర్ఎస్ కాంగ్రెస్‌కు మద్దతు ఇచ్చింది. జిల్లా అధ్యక్షుల నియామకాల ప్రక్రియ తర్వాతే రాష్ట్ర అధ్యక్షుని ఎంపిక" ఉంటుందని కిషన్‌రెడ్డి తెలిపారు. 14 నెలల్లో కాంగ్రెస్ ప్రజలకు ఒరగబెట్టింది ఏమీ లేదు. అరచేతిలో వైకుంఠం చూపించి అధికారంలోకి వచ్చారు. బీఆర్ఎస్, కాంగ్రెస్‌కు శాసన మండలి ప్రాధాన్యతను తగ్గించాయి. ప్రజా సమస్యల పోరాటానికి శాసన మండలి వేదిక. కుల గణనకు బీజేపీ వ్యతిరేకం కాదు. ముస్లింలను బీసీ లో చేర్చే కుట్ర జరుగుతుంది. దానికి వ్యతిరేకం" అని కిషన్‌రెడ్డి చెప్పారు.

## చంద్రబాబు జుట్టు ప్రధాని మోదీ చేతిలో ఉంది
## రేవంత్ జుట్టు చంద్రబాబు చేతిలో ఉంది

మొదటి పేజి తరువాయి



తెలంగాణ ప్రజలు చేసుకున్న దురదృష్టం అని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇదే సమమంలో పసుపు బోర్డును ఏదో నామమాత్రంగా ఏర్పాటు చేశారని ఆరోపించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత నిజామాబాద్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ..'కవిత విషయంలో మాట్లాడవద్దని రేవంత్‌కు సుప్రీంకోర్టు చీవాట్లు పెట్టినా ఆయన మారలేదు. మరోసారి కోర్టు చీవాట్లు పెట్టాలేమో. ఇక, ప్రజాభవన్‌లో చంద్రబాబు, రేవంత్ భేటీ అయిన తర్వాతే ఆంధ్రకు నీటి తరలింపు జరుగుతోంది. రేవంత్ రెడ్డి జుట్టు చంద్రబాబు చేతిలోనే ఉంది. ఇదే సమయంలో చంద్రబాబు జుట్టు ఢిల్లీలో ఉన్న ప్రధాని మోదీ చేతిలో ఉంది. చంద్రబాబు ప్రతిపాదనపై సీఎం రేవంత్.. కేంద్రానికి లేఖ రాయాలని డిమాండ్ చేస్తున్నాం. ఇలాంటి ముఖ్యమంత్రి ఉండటం తెలంగాణ ప్రజల దురదృష్టమని అన్నారు. ఇదే సమయంలో పసుపు బోర్డు ఏర్పాటుపై కవిత స్పందిస్తూ..'పసుపు రైతుల పరిస్థితి చూస్తే గుండె తరుక్కుపోతోంది. పసుపు ధర రోజురోజుకూ పతనం అవుతోంది. 15వేల మద్దతు ధర ఇస్తామని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మోసం చేశాయి. వ్యాపారులు సిండికేట్ అయి పసుపు రైతులను దగా చేస్తున్నారు. దీనిపై మార్చి ఒకటో తేదీ వరకు డెడ్‌లైన్ విధిస్తున్నాం. పసుపు క్వింటాలుకు పదిహేను వేల ధర ఇవ్వకుంటే రైతులతో కలిసి కలెక్టరేటును ముట్టడిస్తాం. పసుపు బోర్డు నామమాత్రంగా ఏర్పాటు చేశారు. పార్లమెంట్‌లో బిల్లు పెట్టి పాస్ చేయిస్తే రైతులకు న్యాయం జరుగుతుంది. పసుపు క్వింటాల్‌కు 12వేలు ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. ఎన్నికల్లో ఇచ్చిన హామీని కాంగ్రెస్ నేతలు నిలబెట్టుకోవాలి. 12వేల కంటే ధర తక్కువగా వస్తే బోనస్ రూపంలో రైతులకు చెల్లించాలి' అని డిమాండ్ చేశారు.

## మహిళల రక్షణ కోసం ప్రత్యేక యాప్

అమరావతి: మహిళల రక్షణ కోసం ప్రత్యేక యాప్ ను అందుబాటులోకి తీసుకురావాలని హోంమంత్రి వంగలపూడి అనిత అధికారులను ఆదేశించారు. డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా, ఇతర పోలీస్ ఉన్నతాధికారులతో రాష్ట్ర సచివాలయంలో శుక్రవారం మంత్రి సమీక్ష నిర్వహించారు. బడ్జెట్ ప్రాధాన్యతలకు సంబంధించిన అంశాలతో పాటు రాష్ట్రంలో మహిళలు, చిన్నారుల రక్షణ, తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. హెల్ప్ డెస్కుల ఏర్పాటుపై దిశానిర్దేశం చేశారు. మార్చి 8న మహిళా దినోత్సవం నాడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా మహిళల రక్షణ కోసం ప్రత్యేక యాప్ ను ప్రారంభించే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అంతకు ముందు విజయవాడలోని క్యాంప్ కార్యాలయంలో నర్సరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు ఆధ్వర్యంలో సాయి సాధన చిట్ ఫండ్ బాధితులు మంత్రి అనితను కలిశారు. నరసరావుపేటలో సాయి సాధన చిట్ ఫండ్ ఇటీవల బోర్డు తిప్పేయడంతో సుమారు రూ.200 కోట్ల మేర మోసం జరిగిందని, బాధితుల్లో పేద, మధ్యతరగతి ప్రజలే ఎక్కువగా ఉన్నారని వివరించారు. బాధితులకు సరైన న్యాయం చేయాలని ఎమ్మెల్యే కోరారు. ఘటనలో నిందితులను అరెస్టు చేయడం జరిగిందని, త్వరలోనే బాధితులకు న్యాయం జరిగేలా చూస్తామని మంత్రి హామీ ఇచ్చారు. సాయి సాదన చిట్ ఫండ్ కేసు విచారణకు సిట్ ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.

## ఢిల్లీ అసెంబ్లీ సమావేశాలకు రంగం సిద్ధం..

మొదటి పేజి తరువాయి



అదే తేదీ మధ్యాహ్నం 2 గంటలకు స్పీకర్ ఎన్నిక జరుగనుంది. 25వ తేదీన లెఫ్టినెంట్ గవర్నర్ అసెంబ్లీలో ప్రసంగం ఉటుంది. ఇక 27వ తేదీ గవర్నర్ ప్రసంగంపై ధన్యవాద తీర్మానం చర్చ జరుగనుంది. మరొకవైపు 25వ తేదీన ఆమ్ ఆద్మీ పార్టీ(ఆప్) ప్రభుత్వంలో పెండింగ్ లో ఉంచిన కాగ్ రిపోర్ట్ ను సైతం అసెంబ్లీలో ప్రవేశపెట్టే అవకాశం ఉంది. 25, 27 తేదీల్లో కాగ్ రిపోర్ట్ పై చర్చించే అవకాశాలు కనబడుతున్నాయి. తాము అసెంబ్లీ తొలి సెషన్ లోనే కాగ్ రిపోర్ట్ ను అసెంబ్లీలో ప్రవేశపెడతామని ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా ఇప్పటికే స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే కాగ్ రిపోర్ట్ ను అసెంబ్లీలో ప్రవేశపెట్టే అవకాశం కనిపిస్తోంది. ప్రభుత్వ నిధులను గత పాలకు దుర్వినియోగం చేశారని, ఎక్సైజ్ పాలసీలో అవతవకలు జరిగాయని కాగ్ నివేదిక పేర్కొన్న తరుణంలో దానికి ప్రాధాన్యత సంతరించుకుంది. గతంలో ప్రతిపక్ష హోదాలో ఉన్న బీజేపీ.. కాగ్ నివేదికపై పదే పదే పట్టుబట్టింది. కానీ అది చివరకు అసెంబ్లీకి రాలేదు. దాంతో ప్రస్తుత బీజేపీ సర్కారు కాగ్ నివేదికను అసెంబ్లీ సాక్షిగా బహిర్గతం చేసే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.

## సృజనాత్మకత ,సామాజిక బావోద్వేకా అభివృ ది పై శిక్షణ



రేపల్లె, (జనం రిపోర్టర్ ):సృజనాత్మకత మరియు సామాజిక భావోద్వేగా అభివృద్ధి.పిల్లలకి అనుకూలమైన బోధన అభ్యసన సామాగ్రి ని రూపొందించటం స్థానికంగా దొరికే వనరులను ఉపయోగించి కిట్ తయారు చేయటం బోధన అభ్యసన సామాగ్రి గురుంచి వివరించి, వాటిలోని రకాలు మరియు ప్రేయోజనాలు గురుంచి వివరించటం జరిగింది.తదుపరి కమ్యూనిటీ మొబిలైజేషన్ లో భాగంగా అంగన్వాడీ కార్యకర్తలు నిర్వహించే గృహ సందర్శనలు, తల్లి తండ్రుల సమావేశాలు, తల్లుల వర్క్ షాప్ మొదలగువాటిలో వారు అనుసరించవలసిన పద్ధతుల గురుంచి వివరించి చెప్పటం జరిగింది ప్రాజెక్ట్ పరిధిలో రేపల్లె మండలం నందు ఎంపీహెచ్స్ 3 వ వార్డ్ నందు 45 మంది అంగన్వాడీ కార్యకర్తలకు, ఎస్ ఎస్ ఎస్ ఎం ఎల్ హెచ్ స్ రేపల్లె నందు 45 మంది కార్యకర్తలకు, ఉల్లిపాలెం జడ్పీహెచ్ స్ నందు రెండు బ్యాచ్ లలో 92 మంది అంగన్వాడీ కార్యకర్తలు ఈ శిక్షణ కార్యక్రమం కు హాజరు అయినారు.పాల్గొన్నవారుడి ఆర్ పి లు ఎం సుచిత్ర - సి డి పి ఓ టి సురేష్ - ఎస్ జి టి ప్రభాకర్ - ఎస్ జి టి శివ జ్యోతి - సూపెర్వైసర్.మరియు అంగన్వాడీ కార్యకర్తలు.

## నిజాంపట్నం మండల సర్వసభ్య సమావేశము

రేపల్లె, (జనం రిపోర్టర్ ):ప్రభుత్వ నిబంధనల ప్రకారం మండల సర్వసభ్య సమావేశం ప్రతి 90 రోజులకి ఒకసారి జరగాల్సిన ఈ సమావేశం ఈరోజు మండల కేంద్రమైన నిజాంపట్నంలో మండల పరిషత్ కార్యాలయంలో శనివారం నిర్వహించారు. అయితే ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ఉన్నందువల్ల కోడ్ ని ఉల్లంగించకుండా ఎంపీపీ మోపిదేవి విజయనిర్మల అధ్యక్షతన జరగాల్సిన కార్యక్రమం నిబంధనల ప్రకారం అధికారులు, జడ్పిటిసి, సర్పంచు లు, ఎంపీటీసీలు కార్యదర్శులు వివిధ శాఖ అధికారులు కార్యక్రమానికి హాజరయ్యారు.

## పారిశుద్ధ్యం విషయంలో అలసత్వం వహించవద్దని కార్మికులకు సూచించారు జి.రఘునాథరెడ్డి




బాపట్ల (జనం రిపోర్టర్ ):బాపట్ల పురపాలక సంఘ పరిధిలోని వార్డుల నందు ఈ రోజు ఉదయం నుండి మునిసిపల్ కమిషనర్ జి.రఘునాథరెడ్డి పర్యటించారు.ఆర్ట్స్ కాలేజీ మరియు చీలు రోడ్డు వద్ద పారిశుద్ధ్య కార్మికులతో మాట్లాడుతూ ప్రతిరోజు వార్డుల నందు నిర్వహించే పారిశుద్ధ్యయం విషయమై వారికి కొన్ని సూచనలు చేశారు. పారిశుద్ధ్యం విషయంలో అలసత్వం వహించవద్దని కార్మికులకు సూచించారు. శానిటరీ ఇన్స్పెక్టర్లతో మాట్లాడుతూ దోమల నివారణకు ప్రతిరోజు ఫాగింగ్ తప్పనిసరిగా చేయాలన్నారు. ప్రతిరోజు కూడా ప్రజలు పారిశుద్ధ కార్మికులకు అందించే చెత్తను తడి చెత్త పొడి చెత్త మరియు హానికర వ్యర్థాలుగా వేరు చేసేలా వారికి అవగాహన కల్పించాలన్నారు.రోడ్ల మార్జిన్ ల నందు ఎక్కడ కూడా చెత్త నిల్వలు లేకుండా చూడాలన్నారు.జి.బి.సి రోడ్డు నందు నీటి పైపులైను లీకేజీని గుర్తించి సత్వరమే దాన్ని బాగు చేయాలని ఇంజనీరింగ్ సిబ్బందిని ఆదేశించారు. అనంతరం మున్నం వారి పాలెం నందు నీటి సరఫరా విషయమై నేరుగా గృహాల వద్దకు వెళ్లి యజమానులతో మాట్లాడారు.ప్రతిరోజు నీటి సరఫరా సక్రమంగా జరుగుతుందో లేదో, ఇబ్బందులు ఉన్నవో వారినే వివరాలు అడిగి తెలుసుకున్నారు. దిగువ ప్రాంతాలకు ప్రతిరోజు ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా తప్పకుండా చేయాల్సిందేనని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. నీటి సరఫరా విషయంలో అలసత్వం వహిస్తే సహించేది లేదన్నారు. వారి వెంట పురపాలక సంఘ సిబ్బంది, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

## నాటు సారా అమే వ్యక్తి అరెస్టు




రేపల్లె (జనం రిపోర్టర్ ):డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఆఫీసర్ ,బాపట్ల వారి ఆదేశాలు మేరకు చెరుకుపల్లి మండలంలోని గూడవల్లి గ్రామ పరిసర ప్రాంతాలలో నాటు సారా అమ్మకాల గురించి వచ్చిన సమాచారం మేరకు , స్థానిక నగరం ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సీఐ మార్టూరి శ్రీరామ్ ప్రసాద్ శనివారం వారి సిబ్బందితో కలిసి గూడవల్లి గ్రామ పరిసర ప్రాంతాలలో గస్తి తిరుగుతుండగా బస్ స్టాప్ దగ్గర ఒక వ్యక్తి ప్లాస్టిక్ క్యాను పట్టుకుని అనుమానాస్పదముగా కనిపించడం జరిగింది . నగరం ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సీఐ అనుమానముతో అతని విచారించి తన దగ్గర ఉన్న 10 లీటర్ల పరిమాణం కలిగిన ప్లాస్టిక్ క్యాను ను పరిశిలించగా అందులో 5 లీటర్ల నాటుసారాయి లభించింది.అంతట ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సీఐ అతని అరెస్ట్ చేసి అతని వద్ద ఉన్న క్యాను ను స్వాదినపరచుకున్నారు ఈ దాడులలో కానిస్టేబుల్ కె.శ్రీనివాసరెడ్డి, కె మధుసూదన్ రావు , కె వెంకట రమణ మరియు స్టేషన్ డ్రైవర్ పాల్గొన్నారు.సమర్పించినవారుస్టేషన్ హౌస్ ఆఫీసర్ , ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ ,నగరం %ూ౧ చీ: 9490455599

## ప్లాస్టిక్ అధికంగా ఉపయోగించడం ద్వారా భవిష్యత్తులో మనమే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటాం

### సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధం ప్రజలు చెత్తను రోడ్లపై వేయకూడదు

### పారిశుధ్యం మెరుగుదలకు పురపాలక సంఘం అహర్నిశలు శ్రమిస్తుంది కమిషనర్.జి.రఘునాధరెడ్డి





బాపట్ల (జనం రిపోర్టర్ ): బాపట్ల పురపాలక సంఘ కార్యాలయము కమిషనరు వారి ఛాంబర్ నందు ఈరోజు ఉదయం సచివాలయ పారిశుద్ధ్య విభాగ కార్యదర్శులతో మునిసిపల్ కమిషనర్.జి.రఘునాధరెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు గృహ యజమానుల పారిశుద్ధ్య కార్మికులకు అందించే తడి చెత్త, పొడి చెత్త మరియు హానికర వ్యర్ధాలను వేరు చేసి అందించేలా ప్రజలకు అవగాహన కల్పించాలని కార్యదర్శులకు సూచించారు. ఇప్పటికే చెత్తను వేరు చేసి ఇవ్వడానికి పురపాలక సంఘం ద్వారా గృహాలకు మూడు రకాల డబ్బాలను అందించడం జరిగినదని ఆయన అన్నారు.హెూం కంపోస్టింగ్ విధానం పై ప్రజలకు అవగాహన కల్పించి తద్వారా కలిగే లాభాలను ప్రజలకు తెలియజేయాలన్నారు. పట్టణం పారిశుద్యం మెరుగుదల విషయంలో ప్రజలు పురపాలక సంఘానికి సహకరించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజలు ఎక్కడ కూడా చెత్తను రోడ్లపై వేయకూడదని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పట్టణ ప్రజలు ప్లాస్టిక్ ను స్వచ్ఛందంగా నిషేధించి గుడ్డ సంచులను ఉపయోగించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ప్లాస్టిక్ నిషేధం విషయమై సచివాలయ కార్యదర్శులతో మాట్లాడుతూ ప్లాస్టిక్ వల్ల కలిగే నష్టాలను ప్రజలకు వివరించాలన్నారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధం విషయంలో ఎవరికి కూడా మినహాయింపు లేదన్నారు. ఇప్పటికీ కూడా ప్లాస్టిక్ అమ్మకాలు జరిపే దుకాణాలపై ఆకస్మిక దాడులు నిర్వహించి కఠిన చర్యలు తీసుకుంటామని దుకాణ యజమానులను హెచ్చరించారు. పట్టణంలో మెస్ లు,హెూటల్స్,రెస్టారెంట్ ల యజమానులు ప్లాస్టిక్ కవర్లను అధికంగా వినియోగిస్తున్నారని ఫిర్యాదులు వస్తున్నాయన్నారు.ప్లాస్టిక్ అధికంగా ఉపయోగించడం ద్వారా భవిష్యత్తులో మనమే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటామని ఆయన ప్రజలకు తెలియజేశారు. పారిశుద్ధ్యం మెరుగుదలకు పురపాలక సంఘం అహర్నిశలు శ్రమిస్తుందని ఆయన అన్నారు.దాని విషయమై పట్టణ ప్రజలు కూడా సహకరించి పరిశుభ్ర బాపట్ల గా మన ఊరిని తీర్చిదిద్దుకుందామని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో శానిటరీ ఇన్స్పెక్టర్లు సి.హెచ్.కరుణా,డి. శ్రీనివాసరావు సచివాలయ కార్యదర్శులు ఉన్నారు.

## అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కార్యాలయం ముందు సిపిఐ ఆందోళన

### అక్రమ నిర్మాణం చేపడుతున్న మాజీ ఎంపీపీ పై చర్యలు తీసుకోవాలి

### సిపిఐ వనపర్తి జిల్లా కార్యదర్శి కె విజయ రాములు




ఆత్మకూర్ వనపర్తి జిల్లా ప్రతినిధి(జనం రిపోర్టర్ ):ఆత్మకూరు మునిసిపాలిటీ కేంద్రంలో కొందరు అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్నారని ఆరోపిస్తూభారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో శనివారం ఆత్మకూరు మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ వనపర్తి జిల్లా కార్యదర్శి కె విజయరాములు మాట్లాడుతూ ఆత్మకూరు పట్టణంలో బాబా కాలనీలో నీ టీఎన్ జీవో బిల్డింగ్ పక్కనఉన్న 20 ఫీట్ల రోడ్డుకు అడ్డంగా ఎలాంటి పర్మిషన్లు లేకుండా అక్రమ కట్టడాన్ని చేస్తున్న మాజీ ఎంపీపీ బంగారు శ్రీను పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాబా కాలనీలో నిర్మించిన వెంచర్లో 10% ల్యాండ్ పూర్తి వివరాలు ఇవ్వాలని ఆత్మకూరు కమిషనర్ ను ఆయన డిమాండ్ చేశారు. పట్టణంలో అనేక వెంచర్ల లో ఉన్న 10% ల్యాండ్ కమ్యూనిటీ పర్పస్ కోసం ప్రజల అవసరాల కోసం 10% ల్యాండ్ వెంచర్ల లో



తప్పనిసరిగా ఉండాలని అది మున్సిపాలిటీ పరిధిలో అప్పటి గ్రామ పంచాయతీ ఇప్పటి మున్సిపాలిటీ పరిధిలో ఉండాలి కానీ ఈ ప్రభుత్వ స్థలాలన్నీ కబ్జాదారుల చేతులకు అసెస్మెంట్ నెంబర్లు ఇచ్చి మున్సిపల్ కమిషనర్లు టిపివోలు పర్మిషన్లు ఇచ్చి 10% ల్యాండ్లను కబ్జా దారుల చేతుల్లో పెట్టారని ఆరోపించారు. వెంటనే అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ మండల సహాయ కార్యదర్శి కే మోష అమరచింత మండల కార్యదర్శి అబ్రహం ,భాస్కర్, ఏఐవైఫ్ నాయకులు ఎండి కుతుబ్ సి ఎన్.శెట్టి ,రవీందర్, శేఖర్, గీతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఆలపాటి రాజేంద్రప్రసాద్ గెలుపుకు ప్రతి ఒక్కరూ సహకరించాలి



రేపల్లె (జనం రిపోర్టర్ ):రాష్ట్ర రెవెన్యూ అండ్ స్టాంప్స్ మంత్రివర్యులు అనగాని సత్య ప్రసాద్ గారు మరియు వారి సోదరులు అనగాని శివప్రసాద్ ఆదేశాల మేరకు ఈరోజు నిజాంపట్నం గ్రామంలోని బిసి రెసిడెన్షియల్ గురుకుల పాఠశాల ఎస్సీ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాల మరియు ఆక్స్ఫర్డ్ స్కూల్ వికాస్ పబ్లిక్ స్కూల్ లిటిల్ ఏంజెల్ పబ్లిక్ స్కూళ్లకు వెళ్లి ఉమ్మడి గుంటూరు కృష్ణా జిల్లాలో గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ గారికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించవలసిందిగా కోరడం జరిగినది ఈ కార్యక్రమంలో అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ బొమ్మిడి రామకృష్ణ నాయుడు నరసింహమూర్తి ముస్లిం నాయకులు ఖాదర్ బాబు ఇమ్రాన్ ఖాన్ అబ్బాస్ ఖాన్ భాష ఏసి మస్తాన్ మరియు జనసేన నాయకులు నిజాంపట్నం మండల ప్రధాన కార్యదర్శి కొండేపి ఓం ప్రకాష్ దంతిబోయిన రాంబాబు శివాంజనేయులు మరియు టిడిపి కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ ప్రిన్సిపాల్ జి శ్రీధర్




హసన్ పర్తి మండలం (జనం రిపోర్టర్ ): హసన్ పర్తి మండలంలోని జయగిరి గ్రామంలో ఈరోజు ఎంయుపిఎస్ పాఠశాలలో విద్యార్థులే ఉపాధ్యాయులుగా పాఠశాల స్వపారి పాలన దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది అని పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి శ్రీధర్ తెలియజేశారు విద్యార్థులే ఉపాధ్యాయులుగా హెచ్ఎం గా వైష్ణవి,డిఇఓ గా సాత్విక్, ఎంఇఓ గా రామ్ చరణ్, వ్యవహరించారు ఉపాధ్యాయులుగా 6,7 తరగతుల విద్యార్థులు చక్కగా వ్యవహరించారు,ముగింపు సమావేశంలో ప్రతిభ చూపిన ఉపాధ్యాయులకు బహుమతులు అందించడం జరిగింది కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీహరి, అనిత, అనిల్, కుమారస్వామి, యాకయ్య, విష్ణుమూర్తి, శ్రీధర్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ తాళ్లపల్లి లావణ్య, పాల్గొని విద్యార్థులను అభినందించారు

## పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి లక్ష్మణరావు కు మద్దతు ఇవ్వండి




రేపల్లె, (జనం రిపోర్టర్ ):పట్టభద్రులందరికి నిత్యం అందుబాటులో ఉండే పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి కేఎస్.లక్ష్మణరావుకి విశాలమద్దతు ఇవ్వాలని ప్రజాసంఘాలు ప్రచారంలో రైతుసంఘం నాయకులు పి.నరసింహారావు పిలుపులి... రేపల్లె పట్టణం,మండలంలో ప్రచారంలో పాల్గొన్న అనంతరం సిఐటియు కార్యాలయంలో జరిగిన సమావేశంలో పి. నరసింహరావు మాట్లాడుతూ ఉమ్మడి కృష్ణ, గుంటూరు జిల్లాల్లో వివిధ ప్రజాసమస్యలు మీద నిరంతరం ఉద్యమాల్లో ఉంటూ ఎమ్మెల్సీగా జిల్లా పరిషత్ సమావేశాల్లో రైతాంగ సమస్యలు,వ్యవసాయ సమస్యల మీద నిరంతరం అధికారులతో మాట్లాడటం వ్యవసాయ సమస్యలపై ప్రత్యేకంగా చర్చించేలాగా కెఎస్.లక్ష్మణరావు విశేష కృషి చేస్తున్నారు,శాసనమండలిలో ఉద్యోగ, ఉపాధ్యాయ,నిరుద్యోగ,పెన్షనర్స్,వ్యవసాయ కూలీలు,రైతాంగం సమస్యలపై పిడిఎఫ్ చేస్తున్నా కృషిని పట్టభద్రులందరూ గమనించాలని,ఉపాధ్యాయులు,పట్టభద్రులకు కేటాయించిన స్థానాల్లో రాజకీయపార్టీలు జొరబడటం ద్వారా ప్రజలహక్కులు హరించబడతాయి,ఈ నేపథ్యంలో లక్ష్మణరావు గెలుపు అంటే పట్టభద్రులు అందరు గెలుపుని ప్రజలా గొంతుకను శాసనమండలిలో వినిపించాలంటే లక్ష్మణరావు గెలుపు ఆవసరమని అన్నారు,27వ తేదీ జరుగుతున్న శాసనమండలి పోలింగ్ లో కెఎస్.లక్ష్మణరావు గారికి ఒకటో ప్రాధాన్యత ఓటువేసి గెలిపించాలని కోరారు.ఈ ప్రచార కార్యక్రమంలో రేపల్లె పట్టణం,మండలంలో పలువురు ప్రముఖులు మరియు విద్యాసంస్థ, తదితర ప్రవేట్ సంస్థల్లో వ్యక్తులుని కలిసి ఓటు అభ్యర్థించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిఐటియు బాపట్ల జిల్లా అధ్యక్షులు సిహెచ్. మణిలాల్, ప్రజా సంఘాల నాయకులు బి ఎల్ కె ప్రసాద్,కే.సాయి ప్రసాద్,డి.అగస్టీన్, కే.రమేష్, కె.ఆశీర్వాదం తదితరులు పాల్గొన్నారు

## భూగర్భ జలాల పెరుగుదలకు అంగన్వాడి కేంద్రాల వద్ద ఇంకుడు గుంతలు నిర్మించాలి జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి



బాపట్ల (జనం రిపోర్టర్ ): భూగర్భ జలాల పెరుగుదలకు అంగన్వాడి కేంద్రాల వద్ద ఇంకుడు గుంతలు నిర్మించాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. భూగర్భ జలాల పెరుగుదలపై సంబంధిత శాఖల అధికారులతో శనివారం స్థానిక కలెక్టరేట్ ఛాంబర్ లో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు.జలవనరులను సంరక్షించడానికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని కలెక్టర్ చెప్పారు. వర్షపునీటిని ఒడిసిపట్టేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. ప్రభుత్వ భవనాలపై కురిసే వర్షపు నీరు నేరుగా భూమిలోకి వెళ్లేలా ఇంకుడు గుంతలు నిర్మించాలన్నారు. ప్రజా ప్రయోజనం కొరకు ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను అధికారులు చేరుకోవాలన్నారు. స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడిచే ప్రతి అంగన్వాడి కేంద్రం వద్ద ఇంకుడు గుంతల నిర్మాణాలపై ఆయన ఆరా తీశారు. 261 ఇంకుడు గుంతలు నిర్మాణానికి ప్రభుత్వం లక్ష్యంగా ఇచ్చిందని, అందులో 112 పూర్తకాగ, 129 నిర్మాణంలో ఉన్నాయన్నారు. మిగిలిన 18 ఇంకుడు గుంతల నిర్మాణాలకు భూసేకరణ చేపడుతున్నామని కలెక్టర్ కు ఎస్ ఈ పంచాయతీరాజ్ వివరించారు. నిర్దేశిత లక్ష్యాలను యుద్ధ ప్రాతిపదికన ఈ నెలాఖరుకు పూర్తి చేయాలని పంచాయతీరాజ్ ఎస్. ఈ ని ఆయన ఆదేశించారు. అంగన్వాడి కేంద్రాల్లో 190 మరుగుదొడ్ల నిర్మాణాలకు ప్రభుత్వం లక్ష్యాలను ఇచ్చిందన్నారు. అందులో లక్ష్యాలను పూర్తి చేయడమైనదని గ్రామీణ నీటి సరఫరా అధికారులు జిల్లా కలెక్టర్ వివరించారు , అదేవిధంగా మంచినీటి సరఫరా లో ఇచ్చిన లక్ష్యాలను కూడా పూర్తి చేసామని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. పెండింగ్ పనులు ఉంటే వాటిని ఈ నెలాఖరుకు పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. 73 అంగన్వాడీ కేంద్రాలలో విద్యుత్ కనెక్షన్లను ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశించిందన్నారు. అందులో 46 కనెక్షన్లకు సర్వీస్ వైర్ ఏర్పాటు చేయగా, మిగిలిన 27 కనెక్షన్లను ఈనెలాఖరికి పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను ఈ నెలాఖరులోపు పూర్తి చేసి నివేదిక అందించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో స్త్రీ, శిశు సంక్షేమ శాఖ పిడి ఉమా, పంచాయతీరాజ్ ఇంచార్జి ఎస్ఈ జి రతన్ బాబు, ఆర్.డబ్ల్యూ.ఎస్ డీ.ఈ మాధవి, ఏపీ సీపీడీసీఎల్ డి. ఈ కోటేశ్వరరావు పాల్గొన్నారు.

## 'జనం' కథనానికి స్పందన



వేలేరుపాడు (జనం రిపోర్టర్ ):'యర్రబోరు గ్రామస్తుల దాహం కేకలు ' అని జనం తెలుగు దినపత్రికలో వార్త రావడంతో అధికారులు వెంటనే స్పందించి ఆ యొక్క సమస్యను పరిష్కరించి గ్రామస్తులకు నీటిని విడుదల చేశారు, దీనితో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు,ఈ యొక్క కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మడివి, రాంబాబు, యర్రబోరు గ్రామస్తులు పాల్గొన్నారు.

## సిబ్బంది సమస్యల పరిష్కారంకే "పోలీస్ దర్బార్".....

### రామగుండం పోలిస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్....




రామగుండం(జనం రిపోర్టర్ ):రామగుండం:ఫిబ్రవరి 22. రామగుండం కమిషనరేట్ స్పెషల్ పార్టీ, త్వరగా స్పందించే బృందం క్విక్ రెస్పాన్స్ టీమ్ బృందం , అధికారులకు రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎం.శ్రీనివాస్ ఆదేశాల మేరకు కమీషనరేట్ హెడ్ క్వార్టర్స్ లో "దర్బార్" కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమం కు సీపీ హాజరై స్పెషల్ పార్టీ, క్విక్ రెస్పాన్స్ టీమ్ సిబ్బంది తో మాట్లాడి సమస్యలను, వినతిలను ఒక్కొక్కరిని అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది అడిగిన వినతిలను, సమస్యలను వెంటనె పరిష్కరించే విధముగా చూస్తాం అన్నారు.



ఏలాంటి సమస్య ఉన్న దర్బార్ లో చెప్పడం ఇబ్బందిగా ఉంటే ఆఫీస్ కి వచ్చి నేరుగా కలిసి చెప్పవచ్చు అన్నారు. ఈ సందర్బంగా సీపీ మాట్లాడుతూ... స్పెషల్ పార్టీ, క్విక్ రెస్పాన్స్ టీమ్ పోలీస్ విధి నిర్వహణలో భాగంగా ఎన్నో పని ఒత్తిళ్లను ఎదుర్కోనాల్సి వుంటుంది క్రమ శిక్షణ, ప్రణాళికబద్దంగా విధులు నిర్వహించడంతో ద్వారా ఈ ఒత్తిళ్లను అధిగమించవచ్చని, కాని వ్యక్తిగత కారణాలతో ఎదురయ్యే మానసిక ఒత్తిళ్లు చాలా ప్రమాదకరమని కొన్ని సందర్భాల్లో ఈ ఒత్తిళ్ల కారణంగా ఆరోగ్య సమస్యలు ఎదుర్కోనాల్సి వస్తుంది, కొన్ని సందర్భాల్లో ఒత్తిళ్లు తట్టుకోలేక క్షణికావేశంలో తీసుకునే నిర్ణయాలతో కుటుంబ రోడ్డున పడుతుందని ముఖ్యంగా క్షణికావేశంలో తప్పుడు నిర్ణయాలు తీసుకునే ముందు మీ కుటుంబ గురించి ఆలోచించాలని సూచించారు. సిబ్బంది క్రమశిక్షణతో డ్యూటీ లను నిర్వర్తించాలని రామగుండం కమిషనరేట్ కి, తెలంగాణ పోలిస్ మంచిపేరు తీసుకురావాలన్నారు. బయట డ్యూటీస్ కి వెళ్ళినప్పుడు ఇబ్బందుల ఉంటె



సంబందిత అదికారులకు తెలియచేయాలన్నారు. సిబ్బంది క్రమశిక్షణతో, మంచిప్రవర్తన తో విదులు నిర్వర్తించినప్పుడు అదికారులు తమ వెంట ఉంటామన్నారు. సిబ్బందికి చేయవలసిన విధులు, చేయకూడని పనుల గురించి పలు సూచనలు, ఆదేశాలు చేయడం జరిగింది. చెడు వ్యసనాలకు, చెడు స్నేహాలకు అలవాటు పడి, విధులలో నిర్లక్ష్యం వహించినట్లైతే, పోలీస్ శాఖ ప్రతిష్ట కి భంగం కలిగించే విధంగా ప్రవర్తించిన శాఖ పరమైన చర్య తీసుకొవడం జరుగుతుందన్నారు .ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సీ. రాజు, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, ఆర్ఐ లు దామోదర్, శ్రీనివాస్, ఆర్ ఎస్ఐ లు, సిబ్బంది పాల్గోన్నారు.

## ఫీజుల పేరిట విద్యార్థులను వేధిస్తే చూస్తూ ఊరుకోం...
## చదువుకునే రోజులు కాదు ఇవి, చదువుకొనే రోజులు ...
### ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం....




రామగుండం(జనం రిపోర్టర్ ):రామగుండం:ఫిబ్రవరి 22. పెద్దపెల్లి జిల్లాలోని ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు ఫీజుల పేరిట విద్యార్థులను వేధిస్తే చూస్తూ ఊరుకోమని ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..” జిల్లాలో చదువుకునే రోజులు పోయి” చదువుకొనే రోజులు వచ్చాయని, ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు విద్యా వ్యాపారం చేస్తున్నాయే తప్ప, విద్యాభివృద్ధికి తోడ్పాటు నందిస్తలేవని ఆయన అన్నారు. ఫీజులు త్వరగా చెల్లించాలని, చెల్లించని విద్యార్థులను తోటి స్నేహితుల ముందే నిలబెట్టి అవమానపరిచే విధంగా, మనస్థాపానికి గురయ్యే విధంగా వ్యవహరిస్తున్నారని ఆయన అన్నారు. ఫీజులు త్వరగా చెల్లించకపోతే పరీక్షలు నిర్వహించమని,హాల్ టికెట్స్ ఇవ్వమని విద్యార్థులను భయభ్రాంతులకు గురిచేస్తూ, విద్యను దూరం చేసే విధంగా చేస్తున్నారని ఆయన వాపోయారు. ప్రైవేట్ పాఠశాలలు విద్యార్థుల పరిస్థితులను అర్థం చేసుకోవాల్సిన బాధ్యత ఉన్నప్పటికీని, అవేమి పట్టించుకోకుండా ధనార్జనే ధ్యేయంగా వ్యవహరిస్తున్నారని ఆయన అన్నారు. విద్యార్థులను ఫీజుల పేరిట వేధిస్తే చూస్తూ ఊరుకోమని,విద్యార్థులతో వారి తల్లిదండ్రులతో కలిసి పాఠశాలల ఎదుట పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని ఆయన హెచ్చరించారు.

## విద్యార్థులే ... ఉపాధ్యాయులైన వేళ



అమరచింత వనపర్తి జిల్లా ప్రతినిది(జనం రిపోర్టర్ ):అమరచింత మునిసిపాలిటీ కేంద్రంలోని దేశాయ్ మురళీధర్ రెడ్డి మెమోరియల్ ప్రాథమిక పాఠశాలలో శనివారం విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవం శనివారం ఘనంగా జరుపుకున్నారు. ఐదవ తరగతి విద్యార్థులు రితిక కలెక్టర్ అభినాష్ డీఈవో ఎంఈఓ గా ఇలియాస్ ప్రధానోపాధ్యాయులుగా స్వప్న కొంతమంది విద్యార్థులు ఒకరోజు విధులు నిర్వహించారు. పిఈటిగా శ్రీమంత్ సాయి చరణ్ స్వయం పరిపాల దినోత్సవం లో వ్యవహరించారు. ఉపాధ్యాయులుగా మారి కోటి విద్యార్థులకు పాఠాలు బోధించడం చెప్పలేని అనుభూతి కలిగించిందని విద్యార్థులు అన్నారు. ఉపాధ్యాయులు పడుతున్న కష్టం తమకు తెలిసిందని తప్పకుండా ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలు శ్రద్ధగా విని భవిష్యత్తు ఉన్నత స్థానానికి ఎదుగుతామని అన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రధాన ఉపాధ్యాయులు కళావతమ్మ, ఉపాధ్యాయులు పద్మమ్మ బహుమతులను అందజేశారు. అనంతరం విద్యార్థులందరూ గ్రూప్ ఫోటో దిగారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాములు, హరిత, ఆనందలక్ష్మి,, మాసూమ్ బీ,సుధ, శ్రావణి, శ్రీలతా ,బాలమణి పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ ప్రసన్న హరికృష్ణకు మద్దతుగా జనహితం ప్రచారం




ఇబ్రహీంపట్నం, (జనం రిపోర్టర్ ):ఫిబ్రవరి 27 న జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న ఉస్మానియా యూనివార్సిటీ బిడ్డ, ప్రొఫెసర్ ప్రసన్న హరికృష్ణకు మద్దతుగా ఇబ్రహీంపట్నం మండలంలోని డబ్బా, అమ్మక్కపేట, తిమ్మాపూర్, ఇబ్రహీంపట్నం గ్రామాల్లోని పట్టభద్రులను కలిసి జనహితం స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు న్యాయవాది జె.డి.సుమన్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రస్తుత ఎమ్మెల్సీ ఎన్నికలు కార్పొరేట్ శక్తులకు సామాన్యునికి మధ్యన జరుగుతున్నాయని అన్నారు. పట్టభద్రులు ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి అన్నీ విధాలుగా సరైన అభ్యర్థి అయినా ప్రొఫెసర్ ప్రసన్న హరి కృష్ణకు మొదటి ప్రాధాన్యత ఓటేసి మద్దతుగా నిలవాలన్నారు. ప్రసన్న హరికృష్ణ ఉస్మానియా యూనివర్సిటీలో చదువుతున్నప్పటి నుండి అన్యాయలను ప్రశ్నించే వాడని, లక్షలాది మంది విద్యార్థులకు గైడెన్స్ ఇస్తూ పేద మధ్యతరగతి విద్యార్థులకు, నిరుద్యోగులకు ఉచితంగా స్టడీ మెటీరియల్ అందించారాని గుర్తు చేసారు. మండలిలో విద్యార్థి, నిరుద్యోగుల గొంతుకగా ప్రసన్న హరికృష్ణ ఉంటడని మిగితా అభ్యర్థులు కేవలం వాళ్ళ రాజకీయ,వ్యాపార ప్రయోజనాల కోసం మాత్రమే ఈ ఎన్నికల్లో నిలబడ్డారని అన్నారు. ఈ కార్యక్రమంలో నేమురి నరేష్, నవ్వాటు రాజేందర్, రఘు, మహిపాల్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## మార్చి ఒకటి నుండి
## చర్ల పరమేశ్వర స్వామి జాతర బ్రహ్మోత్సవాలు



ఆత్మకూరు వనపర్తి జిల్లా ప్రతినిధి(జనం రిపోర్టర్ ):మార్చ్ ఒకటి నుండి ఆత్మకూరు చర్ల పరమేశ్వర స్వామి జాతర బ్రహ్మోత్సవాలు జరుగుతాయని ఆలయ చైర్మన్ వెంకట్ నరసింహారావు తెలిపారు. బ్రహ్మోత్సవాలకు సంబంధించిన గోడ పత్రికలను ఆలయ కమిటీ సభ్యులతో కలిసి శనివారం స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహం వద్ద విడుదల చేశారు. పరమేశ్వర స్వామి ఆలయ కమిటీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ



శ్రీశ్రీశ్రీ స్వయంభు చర్ల పరమేశ్వర స్వామి జాతర ఉత్సవాలలో భాగంగా మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి ఆదేశానుసారం తెలంగాణ టూరిజం డిపార్ట్మెంట్, దేవస్థానం కమిటీ మెంబర్స్ బోటింగ్ కావలసిన స్థలాన్ని తగు జాగ్రత్తలను పరిశీలించడం జరిగింది. అతి త్వరలో గుడి దగ్గరకి సిబ్బందితో కూడిన బోట్స్ వస్తాయి. ఇందుకు సహకరించినటువంటి మన శాసనసభ్యులు శ్రీహరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సాయి వెంకట రాఘవ, ఆలయ కమిటీ సభ్యులు విష్ణువర్ధన్ రెడ్డి, నాగేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు , పరమేష్, నల్లగొండ శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## డ్రాయింగ్ పోటీల్లో జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ



రాజవొమ్మంగి,(జనం రిపోర్టర్ ):అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల కేంద్రంలో స్థానిక జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల 40 మంది విద్యార్థినీ విద్యార్దులు క్రియేటివ్ ఫైన్ ఆర్ట్స్ అకాడమీ గుంటూరు వారు ఇటీవల నిర్వహించిన జాతీయ స్థాయి చిత్రలేఖన పోటీల్లో పాల్గొనగా నలుగురు బంగారు పతకాలు పొందగా ఇద్దరు వెండి పతకాలు 34 మంది ప్రశంసా పత్రాలు సాధించారని పాఠశాల డ్రాయింగ్ ఉపాధ్యాయులు ఎం కొండబాబు తెలిపారు ఈ సందర్బంగా పాఠశాల ఆవరణలో శనివారం ప్రధానోపాధ్యాయులు డివి గోపాల కృష్ణ ఆధ్వర్యంలో బహుమతి ప్రదానం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు డివి గోపాల కృష్ణ మాట్లాడుతూ జాతీయ స్థాయిలో మన పాఠశాల విద్యార్దులు 6గురు పతకాలు పొంది పాఠశాలకు మంచి పేరు తెచ్చారని అన్నారు. పిఎంసి చైర్మన్ ఎం శ్రీనివాస్ మాట్లాడుతూ జాతీయ స్థాయి చిత్రలేఖన పోటీలలో పాఠశాల విద్యార్దులు బంగారు,వెండి పతకాలు సాధించడం పట్ల విద్యార్దులను అభినందించారు బంగారు పతకాలు పొందిన విద్యార్దులు బి జీవన్ దుర్గేంద్ర,సి హెచ్ ధర్మ వీరేంద్ర సింహాద్రి,ఎం హిమశ్రీ,ఇ.ఎస్.ఎస్.ఎస్ హని ప్రియ తెలిపారు వెండి పతకాలు సాధించిన విద్యార్థులు ఎం వెంకట్ సూర్య,ఎస్ లోవ కుమారి తదితర విద్యార్థులకు పతకాలను,ప్రశంసా పత్రాలను బహుమతులను అందజేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చప్పా సత్యన్నారాయణ మూర్తి,సి హెచ్ శివ కృష్ణ,ఎం కొండబాబు,పోసి బాబు,ప్రసాద్ రెడ్డి,సత్యంబాబు,ఎం.అప్పారావు,జయలక్ష్మి,గంగాభవాని,ఉదయ్, ఏసు కుమారి,రేష్మా,శాంతి ప్రియ,జి వెంకటరమణ,తదితరులు పాల్గొన్నారు.

## బండి రజనికుమార్ నుకలిసిన బిఆర్ఎస్ నాయకులు



హసన్ పర్తి మండలం(జనం రిపోర్టర్ ):ఈరోజు హసన్ పర్తి బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు డా ఎ.బండి రజనీ కుమార్ తల్లి హన్మకొండ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందుతున్న విషయాన్ని తెలుసుకొని ఆసుపత్రికి వెళ్లి పరామర్శించిన 65 డివిజన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు దేవన్నపేట మాజీ సర్పంచ్ చంచు రవీందర్,పిఏసిఎస్ డైరెక్టర్ విజేందర్, డివిజన్ సీనియర్ నాయకులు నద్దునూరి నాగరాజు,సూరం వాసుదేవరెడ్డి, పత్రికా మిత్రులు సీనియర్ జర్నలిస్ట్ అహ్మద్, వేల్పుల ఓదెల తదితరులు పాల్గొన్నారు

## :హసన్ పర్తి విద్యాశాఖ అధికారిగా రాజిరెడ్డి




హసన్ పర్తి మండలం(జనం రిపోర్టర్ ): హసన్ పర్తి మండల విద్యాశాఖ అధికారిగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఈ రాజిరెడ్డిని కలిసి అభినందనలు తెలియజేసిన టిఎస్ యుటిఎఫ్ మండల సభ్యులు అనంతరం మండల విద్యాశాఖ అధికారి ఈ రాజిరెడ్డికి, శాలువతో సన్మానించి 2025 టీఎస్ యుటిఎఫ్ డైరీని అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో హసన్ పర్తి టీఎస్,యుటిఎఫ్ అధ్యక్షులు ఏ శోభారాణి, ప్రధాన కార్యదర్శి టి నరేష్, కోశాధికారి పి నాగరాజు, కార్యవర్గ సభ్యులు సిహెచ్ రాధాకృష్ణ, తదితరులు పాల్గొన్నారు

## లక్ష్మణరావు సేవలు గొప్పవి
## ఫోటోగ్రాఫర్ కు దక్కిన గౌరవం



సింగనమల(జనం రిపోర్టర్ ):ప్రముఖ ప్రఖ్యాతిగాంచిన ఫోటోగ్రాఫర్ గురుగుబెల్లి లక్ష్మణరావు సేవలు గొప్పవని పొందూరు ఎంపీపీ కూన ప్రమీల ఉద్ఘటించారు. శ్రీకాకుళం కొత్త రోడ్డు శాంతి కన్వెన్షన్ హాల్లో గురువారం జరిగిన అన్ని పరుశురాం పాత్ర జీవిత చరిత్ర పుస్తకావిష్కరణ కార్యక్రమంలో భాగంగా ఫోటోగ్రాఫర్ లక్ష్మణరావుకు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిబద్ధతతో, కష్టపడి పనిచేస్తే ఏ స్థాయికైనా వెళ్ళొచ్చు అనడాన్ని ఫోటోగ్రాఫర్ లక్ష్మణరావు నిరూపించారు అన్నారు. ప్రేక్షకుడి ఊహకు వందరెట్లు బెటర్ గా చూపించే ఫోటోగ్రాఫర్స్ నిజంగా గొప్పవాళ్ళు అన్నారు. ఈ వేడుక చూస్తుంటే చాలా ఆత్మీయంగా వుందన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి అధ్యక్షత వహించిన బుడుమూరు శ్రీరామమూర్తి మాట్లాడుతూ కొత్తగా వచ్చే కెమరామెన్స్ కి ఒక సలహా అంటూ, ఏదైనా కార్యక్రమం నిర్వాహకులు ఏం చెప్తే అది చేయడం మంచిదే. కానీ కొందరికి లైటింగ్ మీద అంత పట్టులేకపోవచ్చు. అలాంటప్పుడు నిర్వాహకులను ఒప్పించి పని చేయాల్సిన బాధ్యత వుంది. ఇలాంటి విషయంలో ఫోటోగ్రాఫర్ లక్ష్మణరావు దిట్ట(నవ్వుతూ) ఎవరినైనా మ్యాజిక్ చేస్తారు. ఆ మ్యాజిక్ అందరూ నేర్చుకొని మంచి పేరు తెచ్చుకోవాలి అన్నారు. కార్యక్రమం సందర్భంగా ప్రముఖ పాత్రికేయ నాయకుడు కొంక్యాన వేణుగోపాల్ మాట్లాడుతూ మనిషి పుట్టినరోజు నుండి బారశాల, రజస్వల, వివాహ, ప్రధానం, ప్రత్యేక సమావేశాలు, వేడుకలు మొదలైన కార్యక్రమాలకు ఫోటోగ్రాఫర్ ముఖ్యడని, ఆయన ఇచ్చిన జ్ఞాపకాలు జీవితాంతం మనవద్ద నిలుస్తాయని ఆయన అన్నారు. ఈ సందర్భంగా జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ బి.వి.ఎస్.ఎన్.రాజు మాట్లాడుతూ వ్యక్తులను, కార్యక్రమాలను విజువల్ గా చూపించేది ఫోటోగ్రాఫర్స్ అని, కళతో కూడుకున్న బిజినెస్ ఫోటోగ్రఫీ అన్నారు. మరి అలాంటి కళ ను సేవాదృక్పతంతో ప్రజలకు, పేదలకు అందుబాటులో తీసుకురావడం లక్ష్మణరావు గొప్పతనంగా పేర్కొన్నారు. ఈనాడు జరుగుతున్న ఒక గొప్ప వ్యక్తి సర్ రావు బహదూర్ అన్నెపు పరశురాం పాత్రో జీవిత చరిత్ర పుస్తకావిష్కరణ కార్యక్రమం ఉచితంగా చిత్రీకరణ చేపట్టేందుకు ముందుకు వచ్చిన గొప్ప మనస్కుడు లక్ష్మణరావు అని అన్నారు. ప్రముఖ సినీ డైరెక్టర్, రచయిత గూన అప్పారావు మాట్లాడుతూ ఫోటోగ్రఫర్స్, సినిమాటోగ్రఫర్స్ సినిమా, వేడుక కార్యక్రమాలకు హార్ట్ అండ్ సోల్ అన్నారు. ఫోటోగ్రఫీ అనేది ఒక కళ అని, ఆ కళకు కళ్ళు ఇచ్చేది ఫోటోగ్రఫర్స్ అని అన్నారు. శాంతి కన్వెన్షన్ అధినేత గురుగుబెల్లి నాగరాజు మాట్లాడుతూ ఏదైనా ఒక కార్యక్రమం విజయంలో ఫోటోగ్రఫర్స్ భాగస్వామ్యం చాలావరకు వుంటుందన్నారు. సన్మాన గ్రహీత గురుగుబెల్లి లక్ష్మణరావు మాట్లాడుతూ ఈ వేడుక ఇంత ఘనంగా జరగడం నాకు చాలా ఆనందంగా ఉందన్నారు. నేను ఫోటోగ్రఫీ వృత్తిలోనికి వచ్చి 20ఏళ్లు అనుభవం వుందన్నారు. ఈసందర్భంగా అందరిని కలవడం చాలా ఆనందంగా వుందని, మాజీ సెషన్స్ అండ్ జిల్లా జడ్జి (సూపర్ స్కేల్) పప్పల జగన్నాథరావు, మాజీ బి.ఆర్.అంబేద్కర్ యూనివర్సిటీ మాజీ ఉపకులపతి హనుమంతు లజపతిరాయి, ఐఏఎస్ అధికారి సూర బాలకృష్ణరావు వంటి గొప్ప వ్యక్తుల మధ్య ఇలాంటి గౌరవం దక్కడం నా జన్మ జన్మల అదృష్టం అని, ఇలాంటి సత్కారాలు ఫోటోగ్రఫర్స్ కు మరింత స్ఫూర్తిని ఇస్తాయి అన్నారు. మరింత ఉత్సాహంగా పనిచేయదానికి దోహదపడతాయని ఆయన అన్నారు. ఈ సత్కారం తీసుకోవడం చాలా ఆనందంగా వుందని ఈసందర్భంగా అందరికీ ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ గుంట లీలాప్రసాద్, బూర్జ మండల వైస్.ఎంపీపీ బుడుమూరు సూర్యారావు, సీనియర్ పాత్రికేయులు బగాది నారాయణరావు, బొడ్డేపల్లి శ్రీరామమూర్తి, ప్రముఖ వైద్యులు బొడ్డేపల్లి సురేష్, వైద్యులు అన్నెపు శశిధర్, ప్రముఖ వక్త దుప్పల రవికుమార్, కళింగ కల్చరల్ క్లబ్ ప్రధాన కార్యదర్శి సీపాన రామారావు, పలువురు పెద్దలు, పాల్గొన్నారు.

## సూరజ్ గ్రాండ్ నందు ముఖ్యఅతిథిగా
## అనంతపురం కి విచ్చేసిన పద్మశ్రీ అవార్డు గ్రహీత
### జాతీయ వ్యవస్థాపక,అధ్యక్షులు గౌ౹౹ శ్రీ మందకృష్ణ మాదిగ ని



బుక్కరాయసముద్రం(జనం రిపోర్టర్ ): కలిసి పుష్పగుచ్చాలు అందచేసి శుభాకాంక్షలు తెలియజేసిన బేడ బుడగ జంగం సంక్షేమ సంఘం నాయకుడు శిరిశాల రాంబాబు . ఈ సందర్భంగా వారు ఆయనను ఉద్దేశించి మాట్లాడుతూ మందకృష్ణ లాంటి మహానుభావులుఈ ప్రపంచంలో ఉండబట్టే ఈ మాత్రమైనా బడుగు బలహీన వర్గాలు దళిత కులస్తులకు సమాజంలో గౌరవం రిజర్వేషన్లు లభిస్తున్నాయని అభిప్రాయం వ్యక్తం చేశారు.

## ఎంపి ఎన్నికల్లో వంశీకృష్ణ
## భారీ మెజారిటీతో గెలుపొందాలని కోరుకున్న అభిమాని....
### అభిమాని బొమ్మగాని నర్సింగం మొక్కును తీర్చుకున్న ఎంపి గడ్డం వంశి కృష్ణ...




రామగుండం(జనం రిపోర్టర్ ):రామగుండం:ఫిబ్రవరి 22. గత ఎన్నికల్లో గడ్డం వంశీకృష్ణ ఎంపీగా భారీ మెజారిటీతో గెలవాలని దేవుడుకి ముడుపు కట్టిన అభిమాని బొమ్మగాని నర్సింగం. గెలిస్తే 101 కొబ్బరికాయలు కొట్టి మొక్కు చెల్లిస్తామని దేవున్ని కోరుకున్నాడు. అన్నట్టుగానే ఎంపిగా గెలుపొందారు. ఆ అభిమాని మొక్కిన మొక్కులను ఎంపీ గడ్డం వంశీకృష్ణ ఈరోజు ప్రత్యేక పూజలు చేసి, ముడుపు విప్పి 101



కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. వంశీకృష్ణ ను ఆలయ అర్చకులు శాలువాతో సత్కరించారు. అనంతరం ధర్మారం మండలం నంది మేడారం లో అమరేశ్వర స్వామి ప్రత్యేక పూజలు జరిపించుకొని, అనంతరం ఇటీవల చెయ్యికి గాయం అయ్యి ఆపరేషన్ కావడంతో వెంకటస్వామి ( కాక) అభిమాని, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కాడే. సూర్యనారాయణ ను పరామర్శించారు.పలు వివాహాది శుభకార్యాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## 10 లక్షల ఎంపీ నిధులతో మోరంగపల్లిలో సిసి రోడ్లు ప్రారంభించిన
## వికారాబాద్ జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షుడు కోకట్ మాధవరెడ్డి..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి : మోమిన్ పెట్ (జనం రిపోర్టర్ ):వికారాబాద్ నియోజకవర్గ పరిధిలోనీ మోమిన్ పెట్ మండలం మోరంగపల్లి గ్రామంలో, భారత ప్రభుత్వ విప్, చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి సహకారంతో 10 లక్షల నిధులుమంజూరుతో సిసి రోడ్లు ప్రారంభించిన, భారతీయ జనతా పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు కోకట్ మాధవరెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శివరాజ్, వికారాబాద్ నియోజకవర్గ బిజెపి పార్టీ కోఆర్డినేటర్, జిల్లా దిశా కమిటీ మెంబర్ “వడ్ల నందు.ఈ కార్యక్రమంలో మోమిన్ పేట్ మండల బిజెపి పార్టీ మాజీ అధ్యక్షులు భుజంగ రెడ్డి, సీనియర్ నాయకులు నర్సింహారెడ్డి, బూత్ అధ్యక్షులు మహేందర్, పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## నరహరి ప్రీమియర్ లీగ్ టోర్నమెంట్
## జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియం లో ఘనంగా ప్రారంభం...



రామగుండం(జనం రిపోర్టర్ ): రామగుండం:ఫిబ్రవరి 22. గోదావరిఖని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో సీనియర్ ఐఎఎస్ అధికారి నరహరి జన్మదినాన్ని పురస్కరించుకొని, నరహరి ప్రీమియర్ లీగ్ టోర్నమెంట్ ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా ప్రారంభమైంది.ఈ కార్యక్రమానికి ప్రధాన అతిథిగా కౌశిక హరి హాజరయ్యారు. ప్రత్యేక అతిథులుగా డిప్యూటీ జనరల్ మేనేజర్ కిరణ్ బాబు, డిప్యూటీ జనరల్ మేనేజర్ (పర్సనల్) హనుమంత్ రావు లు పాల్గొన్నారు.నరహరి సేవలను స్మరించుకుంటూఈ సందర్భంగా కౌశిక హరి మాట్లాడుతూ,“పరికిపండ్ల నరహరి తమ సమాజ సేవతో దేశవ్యాప్తంగా గుర్తింపు పొందారని యువతను క్రీడల ద్వారా ప్రోత్సహించేందుకు క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహించడం గొప్ప కార్యక్రమం.” అని అన్నారు.దాతల మద్దతుతో భారీ టోర్నమెంట్ఈ టోర్నమెంట్ విజయవంతం కావడానికి బంగారు స్వామి, రెనీ హాస్పిటల్, విష్వనాథ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, నిఖిల్ వంటి ప్రముఖులు దాతలు మద్దతు అందించారు.



# ప్లాస్టిక్ కవర్లు నిషేధించాలి




రేపల్లె (జనం రిపోర్టర్ ):రేపల్లె పట్టణంలో ఈరోజు రేపల్లె పురపాలక సంఘము మరియు మెప్మా సిబ్బంది కలిసి సింగల్ యూస్ ప్లాస్టిక్ నిషేధించాలని పర్యావరాణ్ణి కాపాడాలని రేపల్లె పట్టణ ప్రజలకు వ్యాపారస్తులు లకు అవగాహన కలిపిస్తూ ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా మునిసిపల్ అధికారి మాట్లాడుతూ ప్రజలు గాని వ్యాపారస్తులుగాని సింగిల్ యూస్ ప్లాస్టిక్ ఐటమ్స్ వాడ వద్దని పర్యావరణానికి నష్టం కలిగే విదంగా చేయవద్దని ప్రధానరహదారులలో చెత్త రోడ్లు పైన వేయవద్దు పారిశుధ్య డిపాపార్మెంటకు సహకరించగలరు అని పర్యావరాన్ని కాపాడాలని అని ఈ సందర్భంగా తెలియ పరిచారు ఈ కార్యక్రమం లో మున్సిపల్ సిబ్బంది మరియు మెప్మా సిబ్బంది మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు...

## కాంగ్రెస్ అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి కే మా మద్దతు సదాశివపేట్ గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్



కరీంనగర్,(జనం రిపోర్టర్ ):కాంగ్రెస్ పార్టీతోనే ఉద్యోగ నిరుద్యోగ పట్టబధ్రుల సమస్యలు పరిష్కారం అవుతాయని విశ్వసించి తమ సంపూర్ణ మద్దతును కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి కి ప్రకటిస్తున్నట్టు సదాశివపేట గ్రాడ్యుయేషన్ అసోసియేషన్ వెల్లడించారు.శనివారం ఈ మేరకు నారాయణఖేడ్ ఎమ్మెల్యే పటోళ్ల సంజీవరెడ్డి ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి కి లేఖను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక యువతకు జిల్లాలోని పరిశ్రమలలో ఉద్యోగ అవకాశాలు కల్పించాలని,ప్రైవేటు పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు, ఉద్యోగ భద్రత తో పాటు కనీస వేతన చట్టమును అమలు చేసి వారికి హెల్త్ కార్డులను మంజూరు చేయాలని విన్నవించారు.స్పందించిన ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి కి ప్రతి సమస్యపై అవగాహన ఉందని ఈ సమస్యను సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తారని వెల్లడించారు.

## పోలీస్ పరిపాలనలోని నైపుణ్యాలను మెరుగుపరచుకునేలా శిక్షణా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

### వికారాబాద్ జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి ఐపీఎస్..!!




వికారాబాద్ జిల్లా ప్రతినిధి (జనం రిపోర్టర్ ):ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన గ్రూప్-4 ఫలితాల ద్వారా పోలీస్ శాఖలో నేరుగా నియమించబడిన జూనియర్ అసిస్టెంట్లకు ఆర్ బి వి ఆర్ ఆర్ తెలంగాణ పోలీస్ అకాడమీ, హైదరాబాద్‌లో 6 వారాల "బేసిక్ ఇండక్షన్ ట్రైనింగ్" నిర్వహిస్తున్నారు. ఈ శిక్షణలో భాగంగా, ఈరోజు 71 మంది ట్రైనీ జూనియర్ అసిస్టెంట్ అధికారులు డిపిఓ , వికారాబాద్‌ను సందర్శించి, డిపిఓ లోని ఏ సెక్షన్, పే సెక్షన్, బడ్జెట్ సెక్షన్, ప్రజా వినతుల పరిష్కార విధానాలు మరియు వివిధ విభాగాల మధ్య సమన్వయం మొదలైన అంశాలపై అధికారులతో శిక్షణ పొందారు."బేసిక్ ఇండక్షన్ ట్రైనింగ్"కు వచ్చిన జూనియర్ అసిస్టెంట్ అధికారులతో జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి, ఐపీఎస్ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, "పోలీస్ శాఖలో పరిపాలనా విభాగం కీలకమైనది. మీరు సాంకేతిక పరిజ్ఞానం, నూతన విధానాలను అవలంబించి, నిష్పక్షపాతంగా, పారదర్శకంగా పనిచేయాలి. పోలీస్ శాఖలో సేవలు అందించేందుకు నైతిక విలువలు, క్రమశిక్షణ, సమర్థత ఎంతో ముఖ్యం. పోలీస్ సిబ్బందికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే





విధంగా, సత్వర సేవలు అందించేందుకు కృషి చేయాలి" అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమ తమ ఆరోగ్యాలపై కూడా ప్రత్యేక శ్రద్ధ పెట్టి, ప్రశాంతమైన వాతావరణంలో పనిచేసే విధంగా అలవాటు చేసుకోవాలని సూచించారు. అలాగే, ట్రైనీలు తమకు కలిగిన సందేహాలను అధికారులతో చర్చించి, పోలీస్ పరిపాలనలోని నైపుణ్యాలను మెరుగుపరచుకునేలా శిక్షణా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ టి.వి. హనుమంత్ రావు , ఆర్ బి వి ఆర్ ఆర్ డి.ఎస్.పి భాస్కర్ , వికారాబాద్ ఏ ఆర్ డి ఎస్ పివీరేష్ , బి సెక్షన్ సూపరింటెండెంట్ మోహనప్ప, పే సెక్షన్ సూపరింటెండెంట్ మీర్జా జావిద్ బేగ్, ఆర్ ఐ డేవిడ్ విజయ్ , ఆర్ ఎస్ ఐ లు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## వేలాల జాతర ఏర్పాట్లను పరిశీలించిన డీసీపీ ఏ.భాస్కర్...



రామగుండం:(జనం రిపోర్టర్ ):రామగుండం:ఫిబ్రవరి 22. మంచిర్యాల జోన్ జైపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మహాశివరాత్రి సందర్భంగా ఫిబ్రవరి 26 నుండి 28 వరకు జరిగే వేలాల జాతర కు సంబంధించిన ఏర్పాట్లను, మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్, పోలీస్ అధికారులతో కలిసి వేలాల గుట్టపైన, వేలాల గ్రామంలో గల టెంపుల్, తదితర ప్రాంతాలను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ..... ప్రజలకు, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, ఏలాంటి ప్రమాదాలకు ఆస్కారం లేకుండా



రోడ్డు మరమ్మతులు చేయించాలని, జాతర సమయం లో ట్రాఫిక్ సమస్య రాకుండా జాతరకు వచ్చిన ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, దేవుడి దర్శనం చేసుకుని వారు క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకునే విధంగా అన్ని ఏర్పాట్లు చేయాలని వేలాల గుట్టపైన,వేలాల గ్రామంలో గల టెంపుల్ ను, గోదావరి లో బాతింగ్ ప్రదేశాలను, పార్కింగ్ ప్రదేశాలను సందర్శించి, పోలీస్ అధికారులకు డిసీపీ సూచించడం జరిగింది.డిసీపీ వెంట జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, శ్రీరాంపూర్ సీఐ వేణు చందర్, జైపూర్ ఎస్ఐ శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

## డంపింగ్ యార్డ్ తో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆక్వా రైతులు





మొగల్తూరు (జనం రిపోర్టర్ ):మొగల్తూరు గ్రామపంచాయతీ శివారు నల్లం వారి తోట డంపింగ్ యార్డులో మొగల్తూరు పంచాయతీలో ఆయా గ్రామాల్లో సేకరించిన చెత్తను వేసి ఆక్వా చెరువులకు నీరు వచ్చే బోదే ను పూడ్చి వేయడంతో చెరువులకు నీరందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని స్థానిక ఆక్వా రైతులు ఆవేదన చెందుతున్నారు. పంచాయతీ పాలకవర్గ సభ్యులు అధికారులు డంపింగ్ యార్డ్ ను వేరే ప్రాంతానికి తరలించాలని తాము ఆక్వా సాగు చేసేందుకు వీలు కల్పించాలని కోరుతున్నారు. ఆక్వా సాగు చేసేందుకు నీటిని తోడుకునే బోదె లో చెత్తాచెదారాలు వేయడంతో నీటిని తోడుకునే వీలు లేకుండా పోయిందని, చెత్త వలన దుర్వాసన వస్తుందని చెరువులు దగ్గర ఉండలేకపోతున్నామని ఆరోపించారు. అధికారులకు ప్రజాప్రతినిధులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న ఫలితం లేదని నీరు వచ్చే మార్గం లేక ఆక్వా చెరువులను సాగు చేయలేకపోతున్నామని అన్నారు.దీనిపై సంబంధిత శాఖ అధికారులు తక్షణమే స్పందించి డంపింగ్ యార్డ్ ను వేరే ప్రాంతానికి తరలించాలని ఆక్వా రైతులకు ఇబ్బందులేకుండా చూడాలని వారు కోరుతున్నారు.

## పకడ్బందీగా ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ

## కరీంనగర్ స్ట్రాంగ్ రూమ్ కు 15 జిల్లాల బ్యాలెట్ బాక్సులు

### ఎన్నికల ప్రవర్తన నియమావళిని కచ్చితంగా అమలు చేయాలి

### ఫలితాల వెల్లడి వరకు ఏఆర్వోలు అందుబాటులో ఉండాలి

### వీడియో కాన్ఫరెన్సో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి




కరీంనగర్,(జనం రిపోర్టర్ ):మెదక్ నిజామాబాద్ కరీంనగర్ ఆదిలాబాద్ పట్టభద్రుల, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయితో కలిసి ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతున్న 15 జిల్లాల్లోని అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.15 జిల్లాల పరిధిలో జరిగే ఎమ్మెల్సీ ఎన్నికలకు బ్యాలెట్ బాక్స్ లో రిసెప్షన్ కేంద్రం కరీంనగర్ లోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ స్టేడియంలో ఉంటుందని ఉన్నారు. అన్ని జిల్లాల నుండి బ్యాలెట్ బాక్సులను కరీంనగర్ కి పంపించేందుకు రూట్ మ్యాప్ సిద్ధం చేసుకోవాలని, భారీ పోలీసు బందోబస్తు మధ్య ఈ ప్రక్రియ జరగాలని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ విధానం ద్వారా పోలైన ఓట్ల బ్యాలెట్ బాక్సులను జిల్లా ఖజానా కార్యాలయంలో ఉంచాలని, కౌంటింగ్ రోజు ఉదయంలోగా ఆ బాక్సులను కరీంనగర్ లోని కౌంటింగ్ కేంద్రానికి తరలించాలని తెలిపారు. కరీంనగర్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టేడియంలో రిసెప్షన్ సెంటర్ ను ఏర్పాటు చేశామని తెలిపారు. జిల్లాల వారీగా, గ్రాడ్యుయేట్, టీచర్స్ వారీగా కౌంటర్లు ఉంటాయని బ్యాలెట్ బాక్సులు సంబంధిత కౌంటర్లలో సమర్పించాలని పేర్కొన్నారు.ప్రతి పోలింగ్ స్టేషన్ కి సీసీ కెమెరా, వెబ్ కాస్టింగ్ ఏర్పాటుకు ప్రక్రియ పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ విధానంలో ఏవైనా సమస్యలు ఉంటే కంట్రోల్ రూమ్ లోని ప్రత్యేక అధికారిని సంప్రదించాలని సూచించారు.పోలింగ్కు అవసరమైన మెటీరియల్ కరీంనగర్ నుండి పంపిస్తున్నామని, వాటిని వివిధ జిల్లాలోని ఎన్నికల అధికారులు క్షుణ్ణంగా పరిశీలించాలని తెలిపారు. అభ్యర్థులకు ఏవైనా అనుమతులు కావాలంటే వాటిని జారీ చేసే లేదా తిరస్కరించే అధికారం ఏఆర్ఓలకు ఉందని అన్నారు. పోలింగ్ సమయానికి 48 గంటల ముందు వరకు మాత్రమే ప్రచారాలకు అనుమతులు మంజూరు చేయాలని సూచించారు. పోలింగ్ ప్రక్రియ మొదలు ఫలితాలు వెల్లడి వరకు ఏఆర్వోలు అందుబాటులో ఉంటూ ఎన్నికలను పర్యవేక్షించాలని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలని అన్నారు.ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్లు ప్రపోజ్ దేశాయ్ వీఆర్వో వెంకటేశ్వర్లు ఆర్డిఓ మహేశ్వర్ పాల్గొన్నారు.

## రాష్ట్ర రవాణా శాఖ మంత్రి ని కలిసిన చేవెళ్ల అసెంబ్లీ ఇన్చార్జి పామేనా భీమ్ భరత్..!!





వికారాబాద్ జిల్లా ప్రతినిధి : చేవెళ్ల (జనం రిపోర్టర్ ): తెలంగాణ రాష్ట్ర మినిస్టర్ క్వార్టర్స్ లో రవాణా శాఖ బి సి సంక్షేమ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ ని తమ స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిసిన చేవెళ్ళ అసెంబ్లీ ఇంచార్జీ పామేన భీమ్ భరత్ మరియు కోమరబండ బుగ్గ రామేశ్వర స్వామి వారి నూతన కమిటీ చైర్మన్ సభ్యుల ప్రమాణ స్వీకారానికి ఆహ్వానించారు.....ఈ కార్యక్రమంలో పాల్గొన్న టీ పి సి సి కార్యదర్శి రామ్ రెడ్డి , షాబాద్ మండల మాజీ సర్పంచ్ రవీందర్ , మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చెన్నయ్య , నర్సింలు , ఆలయ చైర్మన్ వెంకటయ్య , వైస్ చైర్మన్ మాధవ రెడ్డి , దామార్ల పల్లి మాజీ సర్పంచ్ బర్ల యాదయ్య , కొమర బండ గ్రామ అధ్యక్షులు సుభాష్ చంద్రబోస్ మరియు తదితరులు పాల్గొన్నారు......

## డాక్టర్ అంబేద్కర్ భవన నిర్మాణానికి నిధులు కేటాయించండి...

### వృత్తి శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించండి

### సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్...



రామగుండం(జనం రిపోర్టర్ ):రామగుండం: ఫిబ్రవరి 22: పెద్దపల్లి జిల్లా రామగుండం కార్పొరేషన్ రెండో డివిజన్ ఇందిరమ్మ కాలనీలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవన (లైబ్రరీ) నిర్మాణానికి రెండు కోట్ల రూపాయల నిధులు కేటాయించాలని, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణను సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్ కోరారు. ఈ మేరకు గురువారం పెద్దపల్లి జిల్లా పర్యటనలో భాగంగా ఎన్టీపీసీ మాతంగి కాలనీకి వచ్చిన ఎంపీ వంశీకృష్ణను శుక్రవారం రాత్రి మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రామగుండం రెండో డివిజన్ ఇందిరమ్మ కాలనీలో డాక్టర్ అంబేద్కర్ భవన నిర్మాణం కోసం గతంలో స్థలం కేటాయించడం జరిగిందని, అందులో తమరి హయంలో భవనం(లైబ్రరీ) నిర్మించాలని అన్నారు. తాము డాక్టర్ అంబేద్కర్ స్థాపించిన సమతా సైనిక్ దళ్ సంస్థలో పనిచేస్తూ, వారి ఆశయాలకు అనుగుణంగా వారి స్ఫూర్తితో పే బ్యాక్ టు ద సొసైటీ నినాదంతో సమతా ఫౌండేషన్ ను స్థాపించి, నిరు పేదలకు విద్యా, వైద్యం, ఉపాధి మొదలైన సదుపాయాలు అందేలా కృషి చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా దళితులు ఎదుర్కొంటున్న పలు సమస్యలు వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో ఐదవ షెడ్యూల్డ్ (ఉమ్మడి అదిలాబాద్, వరంగల్, ఖమ్మం మహబూబ్నగర్) జిల్లాల ప్రాంతాల్లో నివసిస్తున్న సుమారు 12 లక్షల మంది దళితులకు పుట్టిన భూమిపై హక్కులు లేక, రాజకీయ రిజర్వేషన్ లేక, చదువుకున్న ఉద్యోగాలు రాక అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగం కల్పించిన జీవించే హక్కును తరాలుగా నివసిస్తున్న వారికి వర్తించే విధంగా పార్లమెంట్లో మాట్లాడాలని కోరారు. ముఖ్యంగా యువత మద్యం, మత్తు పానీయాలకు అలవాటు పడుతూ చెడిపోతున్నారని అన్నారు. వారిని మంచి మార్గంలో నడిపేందుకు సమతా ఫౌండేషన్ ద్వారా చట్టాలపై చైతన్యం కల్పిస్తూ, అవగాహన పెంచుతున్నట్లు తెలిపారు.. ఈ కార్యక్రమాలకు తమరు సహాయ సహకారాలు అందించాలని కోరారు. విద్య ద్వారానే అన్ని సమస్యలు పరిష్కారం అవుతాయి కనుక లైబ్రరీలు ఏర్పాటు చేసి యువతను చదువు వైపు మళ్లించాలని కోరారు. వృత్తి శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసి శిక్షణ ఇప్పించి ఉద్యోగ ఉపాధి కల్పించాలని తెలిపారు. రామగుండం మేడిపల్లి ఓసిపి 4 కింద సర్వం కోల్పోయిన దళితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇప్పించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన ఎంపీ వంశీకృష్ణ మాట్లాడుతూ.. వారి తాత కాక వెంకట స్వామి తనకు చెప్పిన మాటలు గుర్తు చేసుకున్నారు. ఎవరైనా ఏదైనా సమస్య మన వద్దకు తీసుకొని వస్తే తప్పకుండా పరిష్కరించాలని తెలిపే వారని అన్నారు. వారి ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తున్నానని, త్వరలోనే మీ సమస్యలకు పరిష్కారం చూపెడతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సమతా సైనిక దళ్ ఎన్టిపిసి పట్టణ కమిటీ అధ్యక్షులు ముడిమడుగుల సురేష్, ప్రధాన కార్యదర్శి చీమల ఆనంద్, వర్కింగ్ ప్రెసిడెంట్ చందనగిరి శివప్రసాద్, కాంగ్రెస్ పార్టీ నాలుగో డివిజన్ అధ్యక్షులు భరత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రసిద్ధ కాశీ విశ్వనాథ దేవాలయాన్ని సందర్శించి స్వామి వారికి పూజలు చేసిన తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిది(జనం రిపోర్టర్ ):కాశీ విశ్వనాథ దేవాలయంతో పాటుగా విశాలాక్షి, కాలభైరవ దేవాలయాలను సందర్శించిన సభాపతి ప్రసాద్ కుమార్.సన్నిహితులతో కలిసి దేవాలయానికి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికిన అధికారులు, దేవాలయ పూజారులు.

## ఏఎంఆర్ టెస్టు చైర్మన్ అభిరామ్ రెడ్డి 860 మంది విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్ అందజేయుట జరిగింది



షాబాద్ (జనం రిపోర్టర్ ):నేడు షాబాద్ మండలంలోని సర్దార్ నగర్, మన్మరి, దోస్వాడ, హోలీ స్పిరిట్, గర్ల్స్ స్కూల్, షాబాద్ కేజీబీవీ స్కూల్, మాంటిసోరి స్కూల్, నవజీవన్ స్కూల్, బాయ్స్ హై స్కూల్, తాళ్లపల్లి స్కూల్ ,శ్రీ చైతన్య మోడల్ స్కూల్, మోడల్ కళాశాల, ధ్యానహిత, పోతుగల్ స్కూల్,హైతాబాద్ స్కూళ్లలో పదవ తరగతి విద్యార్థులకు, "" ట్రస్టు ద్వారా "" ట్రస్ట్ చైర్మన్ శ్రీ ఎలుగంటి అభిరామ్ రెడ్డి గారి ఆధ్వర్యంలో 860 మధి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ మరియు పెన్నులు జామెంట్రీ బాక్స్ పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ శ్రీ ఎలుగంటి మధుసూధన్ రెడ్డి గారు " ట్రస్ట్ చైర్మన్ అభిరామ్ రెడ్డి గారితో, గుడిమల్కాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్ గారితో కలిసి విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో మాజీ ఎంపిటిసిలు గుండాల అశోక్, కుమ్మరి చెన్నయ్య , మాజీ సర్పంచులు రవీందర్ నాయక్ ,నర్సి%శీ%లు,నాయకులు జంగయ్య,శ్రీనివాస్, శేఖర్, ఆంజనేయులు,తౌసీఫ్,దయాకర్ , సూర్య భాయ్ మరియు నాయకులు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## రామగుండం రైల్వే స్టేషన్ ఏపీ ఎక్స్ ప్రెస్ రైలు దిగి 15.904 కేజీల గంజాయి తో పట్టుబడ్డ హైదరాబాద్ వ్యక్తి...

### అనుమానంతో పట్టుకొన్న రామగుండం పోలీసులు....



రామగుండం(జనం రిపోర్టర్ ):రామగుండం:ఫిబ్రవరి 22. హైదరాబాద్ లోని శామీర్ పేటకు చెందిన ఓ వ్యక్తి వైజాగ్ నుండి రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో గంజాయి విక్రయించేందుకు వస్తున్నాడానే రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ , గోదావరిఖని ఏసీపీ రమేశ్ లకు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు, వారి ఆదేశాల మేరకు రామగుండం ఎస్ఐ సంధ్య రాణి,సిబ్బంది తో కలిసి రైల్వే స్టేషన్ ప్రాంతం లో పెట్రోలింగ్ చేసే క్రమంలో, రామగుండం రైల్వేస్టేషన్ లో పోలీసులను చూసి అనుమానస్పదంగా ఉన్న ఓక వ్యక్తి లగేజీ బ్యాగులతో నడుచుకుంటూ వేగంగా వెళుతుండడంతో, అనుమానం వచ్చి బ్యాగులను సోదా చేయడంతో అందులో అక్రమంగా గంజాయి తరలిస్తున్నట్లు గుర్తించడం జరిగింది. దీంతో అతడిని అదుపులోకి తీసుకొని, పోలీస్ స్టేషన్ కు తరలించి విచారించగా, తను శామీర్ పేట మండల పరిధిలోని అతిరాజ్ పల్లి గ్రామానికి చెందిన తీగుల్ల రామకృష్ణ అని, రెండు లగేజీ బ్యాగులలో గంజాయి తో ఎవరికీ అనుమానం రాకుండా వైజాగ్ నుండి ఏపీ ఎక్స్ ప్రెస్ రైలులో దిగాను అని తెలపడం జరిగింది. రెండు బ్యాగులలో 15.904 కేజీల గంజాయి, దాని విలువ రూ. 7,95,200/-గా గుర్తించడం జరిగింది. ఎస్ ఐ రామగుండం సీఐ ప్రవీణ్ కుమార్ కి సమాచారం అందించి, గంజాయిని సీజ్ చేసి తీగుల్ల రామకృష్ణపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించడం జరిగింది. కాగా గంజాయి రవాణా, విక్రయాలతో పాటు ఎంతమంది సరఫరా చేస్తున్నారనే విషయాలపై లోతుగా దర్యాప్తు చేస్తున్నామన్నారు. ఈ టాస్క్ లో పోలీసు సిబ్బంది సంపత్, నరేష్, బాణయ్యలను సీపీ, ఏసీపీ,సీఐ,లు అభినందించారని ఎస్సై సంధ్యారాణి తెలిపారు.

## ప్రతి ఒక్కరిని కలుపుకుని పోవాలి: వికారాబాద్ మాజీ ఎమ్మెల్యేమెతుకు ఆనంద్..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి: (జనం రిపోర్టర్ ): వికారాబాద్ పట్టణంలోని తన నివాసంలో జరిగిన సమావేశంలో వికారాబాద్ మండల బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తల అభిప్రాయం మేరకు వికారాబాద్ మండల నూతన జనరల్ సెక్రెటరీగా శివకుమార్, మండల ఎస్సీ సెల్ విభాగం అధ్యక్షులుగా సిద్దులూర్ శీను, మండల బీసీ సెల్ విభాగం అధ్యక్షులుగా మల్లేష్ యాదవ్, యూత్ జనరల్ సెక్రెటరీగా ఎర్రవల్లి శ్రీధర్ రెడ్డి, సోషల్ మీడియా జనరల్ సెక్రెటరీగా శ్రీనివాస్ గౌడ్ లని నియమించిన వికారాబాద్ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ ఈ కార్యక్రమంలో వికారాబాద్ మండల మాజీ సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు పురుషోత్తం రెడ్డి, మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు నారెగూడెం మహిపాల్ రెడ్డి, మండల



కార్యనిర్వాహక అధ్యక్షులు పడిగల్ల అశోక్, మండల మైనార్టీ విభాగం అధ్యక్షులు గయాజ్లి, మండల యువజన విభాగం అధ్యక్షులు ఉపేందర్ రెడ్డి, సోషల్ మీడియా అధ్యక్షులు అనిల్, మాజీ సర్పంచ్ అంజయ్య, నాయకులు సత్యయ్య గౌడ్, ప్రభాకర్ రెడ్డి, లక్ష్మణ్, హన్మంత్ రెడ్డి, గొట్టిముక్కుల శ్రీనివాస్ రెడ్డి, ధ్యాచారం మల్లికార్జున్, మాజీ వార్డు మెంబర్ మల్లేష్, .సాయిలు, సునిల్, అనిల్, బాలరాజు, ప్రవీణ్, షఫీతదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నూతనంగా నియమితులైనవారికి జిల్లా పార్టీ అధ్యక్షులు డాక్టర్ మెతుకు ఆనంద్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఎప్పటికప్పుడు పార్టీలోని పెద్దల సలహాలు, సూచనల మేరకు ప్రతి ఒక్కరిని కలుపుకుని ముందుకు సాగాలిని, అందరి సహాయ సహకారాలతో మండలంలో బి ఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు.

## ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను బాలికలు సద్వినియోగం చేసుకోవాలి....

### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ....



రామగుండం:(జనం రిపోర్టర్ ):రామగుండం: ఫిబ్రవరి 22:ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను బాలికలు సద్వినియోగం చేసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ అన్నారు. శనివారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ బాలికల మంథని మండలం కూచి రాజు పల్లి గ్రామంలోని మైనారిటీ గురుకులాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. బాలికల గురుకులంలో డార్మెంటరీ, క్లాస్ రూమ్, పారిశుధ్య నిర్వహణ, భోజన హాల్, వంట గది, వంట సామాగ్రి భద్ర పర్చే ప్రదేశాలను అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు.




పిల్లలతో మాట్లాడి హాస్టల్లో అందిస్తున్న భోజనం నాణ్యత, పారిశుధ్య నిర్వహణ , విద్య బోధన వంటి వివరాలను ఆరా తీశారు.ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ మాట్లాడుతూ, మైనారిటీ బాలికల గురుకులంలో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. బాలికలకు ప్రభుత్వం నిర్దేశించిన కామన్ మెన్యూ ను తప్పనిసరిగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. రాబోయే 10వ తరగతి, పరీక్షల దృష్ట్యా స్టడీ అవర్స్ నిర్వహించాలని అన్నారు. అనంతరం అదనపు కలెక్టర్ పిల్లలతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జ్ అధికారి బిసి అభివృద్ధి అధికారి రంగారెడ్డి , భాగ్య లక్ష్మి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ భ్రమరాంబ మల్లేశ్వర స్వామి దేవస్థానం లో మహాశివరాత్రి మహోత్సవములకు ఏర్పాట్లు పూర్తి





పెదకాకాని(జనం రిపోర్టర్ ):ప్రెస్ నోట్ తేది. 22.02.2025శివరాత్రి బ్రహ్మోత్సవములకు ఏర్పాట్లు పూర్తిపెండ్లి కుమారుడు, పెండ్లి కుమార్తెగా శ్రీ మల్లేశ్వరస్వామి, శ్రీ భ్రమరాంబ అమ్మవారుశ్రీ మల్లేశ్వర స్వామి వారి దేవస్థానము, పెదకాకాని నందు మహాశివరాత్రి బ్రహ్మోత్సవములు ది.23-02-2025 నుండి 01-03-2025 వరకు అత్యంత వైభవముగా నిర్వహించబడును. ది. 26-02-2025 మహాశివరాత్రి పర్వదినమున ఉ. 4.00 గం. నుండి ఉ. 7.00 గం. వరకు మాత్రమే భక్తులకు శ్రీ స్వామి వారి గర్భ గుడిలో మూలవిరాట్ నకు అభిషేకములు అనుమతించబడును తదుపరి భక్తులను కేవలం దర్శనమునకు మాత్రమే అనుమతించబడును. భక్తులను రూ. 100/- అభిషేక మండపములో అభిషేకములకు అనుమతించబడును. రాత్రి గం.10.30 నుండి లింగోద్భవ ఏకాథ ద్రవ్యములతో విశేషముగా ఏకాథ రుద్రాభిషేకము రాత్రి గం.12.00 నుండి గజవాహనముపై ఎదుర్కోలోత్సవము, రాత్రి గం. 2.00 నుండి శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వరస్వామి వారి దివ్య కళ్యాణోత్సవము అత్యంత వైభవముగా జరుగునని ది.27-02-2025 సాయంత్రము గం.5.00 లకు శ్రీ స్వామి, అమ్మవార్ల రథోత్సవము, ది.28.02.2025 సా. 5.00 గం. లకు దేవస్థాన ఉత్తర భాగమున మంచి నీటి చెరువు నందు శ్రీ స్వామి, అమ్మవార్లకు తెప్పోత్సవము నిర్వహించబడునని దేవస్థాన ఉపకమీషనరు మరియు కార్యనిర్వహణాధికారి గోగినేని లీలాకుమార్ తెలిపినారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవములలో భాగముగా మొదటి రోజు ఆదివారము శ్రీమల్లేశ్వర స్వామి వారు శ్రీ భ్రమరాంబ అమ్మవారు పెండ్లి కుమారునిగా, పెండ్లి కుమార్తెగా భక్తులను అనుగ్రహించెదరు. రాష్ట్రనలుమూలల నుండి దేవాలయమునకు విచ్చేయు భక్తులకు ఉచిత అన్న ప్రసాద వితరణకు తగు ఏర్పాటు చేయుట జరిగినదని ఆలయ ఉపకమీషనరు తెలిపారు.బ్రహ్మోత్సవములలో భాగముగా ఆదివారము ఉదయం గం.5.00 లకు సుప్రభాత సేవ, పంచహారతులు గం.8.00 లకు స్వామి వారికి మహన్యాసపూర్వక ఏకాథ రుద్రాభిషేకం, సాయంత్రం గం.4.00 లకు విఘ్నేశ్వరపూజ, పుణ్యాహవచనము, పంచగవ్యప్రాశన, దీక్షధారణ, త్రిశూలపూజ, అంకురారోపణ, వాస్తుపూజ, శ్కెవాగ్ని ప్రతిష్ఠాపన జరుగునని రాత్రి గం.10.30 లకు ధ్వజారోహణ, ఆలయ బలిహరణ, సంతానముద్దలు పెట్టునని దేవస్థాన స్థానాచార్యులు పొత్తూరి సాంబశివరావు, ప్రధాన అర్చకస్వామి పొత్తూరి లక్ష్మీనారాయణ వరప్రసాదు తెలిపారు.సాంస్కృతిక కార్యక్రమములలో భాగముగా ఆదివారము సాయంకాలము గం.6.00 భవానీ భక్త సమాజము, పెదకాకాని వారిచే భజన కాలక్షేపము, రాత్రి గం.7.00లకు శ్రీమతి యమ్. ప్రణతి, విజయవాడ వారిచే కూచిపూడి నృత్యము, రాత్రి గం.9.00 శ్రీ శివశక్తి నాట్యమండలి, పెద్దపల్లి వారిచే శ్రీ వల్లీ కళ్యాణం పూర్తి నాటకం తదితర సాంస్కృతిక కార్యక్రమములు జరుగునని తెలిపారు.ది.24.02.2025 సోమవారము శ్రీ భ్రమరాంబ అమ్మవారు శ్రీ వనదుర్గాదేవిగా భక్తులను అనుగ్రహించెదరని తెలిపినారు. అత్యంత వైభవోపేతముగా మహాశివరాత్రి బ్రహ్మోత్సవముల నిర్వహించుటకు ప్రత్యేక ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మహాశివరాత్రి బ్రహ్మోత్సవములలో అధిక సంఖ్యలో భక్తులు దేవస్థానమునకు విచ్చేసి శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వరస్వామి వారి కృపకు ప్రాతులు కావలసినదిగా దేవస్థాన ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్ తెలిపారు. సం/-గోగినేని లీలాకుమార్ ఉపకమీషనర మరియు కార్యనిర్వహణాధికారి.

## సామాజిక సేవా రంగాల్లో మహిళా సంఘాల పాత్ర ఎంతో కీలకమని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు..!!




వికారాబాద్ జిల్లా ప్రతినిధి(జనం రిపోర్టర్ ): వికారాబాద్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ని సమావేశ మందిరంలో స్వయం సహాయక సంఘాల బలోపేతానికై సి ఆర్ పిల వ్యూహంపై జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం జరిగింది. వికారాబాద్ జిల్లాలోని దోమ, వికారాబాద్, దారుర్, మర్పల్లి, మోమినిపేట్ మండలాల్లో పలు జిల్లాలకు సంబంధించిన సి ఆర్ పి లు రెండు వారాలపాటు వివిధ గ్రామాల్లో సందర్శించి స్వయం సహాయక సంఘాల బలోపేతానికై శిక్షణలు నిర్వహించారు. ఈ సందర్భంగా సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ... నిరుపేదల నిర్మూలనే సెర్ప్ యొక్క ప్రధాన



ఉద్దేశమని, స్వయం సహాయక సంఘాలు తమ కుటుంబ ఆర్థిక పరిస్థితులను మెరుగుపరుచుకుంటూనే సామాజిక కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలన్నారు. సమాజంలో బాల్యవివాహాలు, విద్య, ఆరోగ్యం తదితర అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన బాధ్యత కూడా అందరిపై ఉందని కలెక్టర్ తెలిపారు. మహిళా సంఘాలు పొదుపు చేయడమే కాకుండా, బ్యాంకుల నుండి పొందిన రుణాలను సకాలంలో చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. మహిళా సంఘాల ప్రాముఖ్యతను తెలియజేస్తూ గ్రామాల్లో సంఘాలను నెలకొల్పడమే కాకుండా సమావేశాలు నిర్వహించి మూత పడిన సంఘాలు పునరుద్ధరించే విధంగా అధికారులు, సంఘాల నాయకులు కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. మహిళలు ఆత్మబలాన్ని పెంపొందించుకొని అవసరమైన రంగాల్లో తమ నైపుణ్యాన్ని ప్రదర్శించుకుంటూ ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందాలని ఆయన సూచించారు. ఆసక్తి ఉన్న మహిళలకు టైలరింగ్ లో శిక్షణ ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఎప్పటికప్పుడు సమావేశాలు నిర్వహించుకొని పొదుపు, స్త్రీ నిధి, బ్యాంకు లింకేజీ రుణాలు, బ్యాంకులకు చెల్లించిన అప్పుల వివరాలు ఎప్పటికప్పుడు నమోదు చేసుకుంటూ పుస్తక నిర్వహణను చేపట్టాలని కలెక్టర్ సూచించారు. రుణాలు పొందిన మహిళా సంఘాలు సకాలంలో రుణాల చెల్లింపులు వైఫల్యం చెందకుండా నాకు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రతి ఒక్కరూ బాధ్యతలు తీసుకొని స్వయం సహాయక సంఘాలు, గ్రామ సంఘాలు సమావేశాలు నిర్వహించుకుని కార్యచరణతో ముందుకు వెళ్లేలా పనిచేయాలని కలెక్టర్ తెలిపారు. సమీక్షా సమావేశం సందర్భంగా వివిధ జిల్లాల నుండి ప్రాతినిధ్యం వహించి గ్రామాల్లో మహిళా సంఘాల బలోపేతానికి సంబంధించి సూచించిన విషయాలను కలెక్టర్ కు తమ నివేదికల ద్వారా సిఆర్ పి లు వివరించారు. ఈ సమీక్ష సమావేశంలో డిఆర్డిఓ శ్రీనివాస్, అదనపు డిఆర్డిఓ సరోజ, మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు అలవేలు, డిపిఎం వీరయ్య, గ్రామ మహిళ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని అభినందించిన డిజెఎఫ్ జాతీయ అధ్యక్షుడు మానసాని కృష్ణారెడ్డి....



రామగుండం(జనం రిపోర్టర్ ):రామగుండం: ఫిబ్రవరి 22.పెద్దపల్లి నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన డిజేఎఫ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశానికి జాతీయ అధ్యక్షులు మానసాని కృష్ణారెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు మోట పలుకుల వెంకట్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కోల శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షులు మానసాని కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. అక్రిడేషన్ తో సంబంధం లేకుండా వర్కింగ్ జర్నలిస్టులు అందరికీ ఇళ్ల స్థలాల విషయంలో, జర్నలిస్టుల పైన పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని, జర్నలిస్టుల పిల్లలకి ఫీజులలో రాయితీలు ఇవ్వాలని జర్నలిస్టుల తరఫున రాష్ట్రవ్యాప్తంగా, జాతీయ స్థాయిలో పోరాటం చేస్తున్న ఏకైక అసోసియేషన్ డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ అన్నారు. ఇందులో చిన్నా, పెద్ద పత్రికలు యూట్యూబ్ చానల్ లలో పని చేసే జర్నలిస్టులందరికీ వర్తించే విధంగా, జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కొరకు పోరాటం జరిపే దిశగా ప్రతి మండలాల్లో ప్రెస్ క్లబ్ లను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకోబడిన ప్రెస్ క్లబ్ కార్యవర్గాన్ని జాతీయ అధ్యక్షులు మానసాని కృష్ణారెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు మోట పలుకుల వెంకట్ అభినందించారు. ఈ కార్యక్రమంలో జాతీయ కార్యదర్శి సబితం లక్ష్మణ్, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కల్లెపెల్లి కుమార్, ప్రధాన కార్యదర్శి బోయిని ప్రసాద్, ఉపాధ్యక్షులు రాజు, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు తాండ్ర శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి వెన్నంపల్లి శ్రీనివాస్, కోశాధికారి కళ్ళపల్లి సతీష్, చాట్ల ఆశాద్రి, కన్నం అవినాష్, పద్మ, రజిత తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాద అంచుల్లో కాకతీయ కెనాల్ బ్రిడ్జి పట్టించుకోని అధికారులు భయాందోళనలో ప్రయాణికులు



హసన్ పర్తి మండలం (జనం రిపోర్టర్ ): హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలంలోని జయగిరి గ్రామానికి వెళ్లే రోడ్డు ప్రమాద అంచుల్లో ఉంది విషయం ఏమిటంటే ఈ రోడ్డు మార్గంలో కాకతీయ కెనాల్ బ్రిడ్జి ఉంది దీనిని పట్టించుకున్న నాథుడే లేదు ఎందుకంటే జిల్లాకే కూతవేటు దూరంలో ఉన్న ఈ కాకతీయ కెనాల్ బ్రిడ్జిని నిత్యం అధికారులు చూస్తుంటారు, రాజకీయ నాయకులు చూస్తుంటారు, కాకతీయ కెనాల్ అధికారులు సందర్శిస్తుంటారు కానీ ఈ చిన్న వంతెన బ్రిడ్జిని పట్టించుకున్న పాపాన పోలేదు దీనికి తోడు ఎక్కడో అండమాన్ దీవుల్లో ఉన్నట్టుగా జయగిరి గ్రామం ఈ గ్రామానికి చుట్టుప్రక్కల పెద్ద పెద్ద గుట్టలు ఇక్కడి నుండే గ్రానైట్ కు పెట్టింది పేరు ఎందుకంటే ఇక్కడ నాలుగు స్టోన్ కేషర్లు ఉన్నాయి మూడు పెద్ద గ్రానైట్ కోరీలు ఉన్నాయి కేషర్ల నుండి నిత్యం డస్ట్, కంకర,రౌతు,నిత్యం వెళ్తూనే ఉంటుంది ఇదే రోడ్డు బ్రిడ్జిపై నుండి ఎప్పుడో బ్రిటిష్ పరిపాలనలో ఉన్నప్పుడు ఏర్పాటు చేసిన ఈ వంతెన కూలిపోవడానికి సిద్ధంగా ఉంది కానీ ఇంత జరిగినా ఎవరికీ పట్టింపు లేదు అధికారులుకానీ,రాజకీయ నాయకులుగాని పట్టించుకున్న దాఖలు లేవు ఇక్కడ దరిద్రం ఏంటంటే ఒక్కరోజులో లక్షలలో వ్యాపారం జరుగుతుంది కానీ జయగిరి గ్రామానికి సరైన రోడ్డు లేక ప్రాణభయంతో బిక్కుబిక్కున బ్రతుకును ఎలా తీస్తున్నారు గ్రామ ప్రజలు ఎందుకంటే జయగిరి టు హసన్ పర్తి ఇది ప్రధాన రోడ్డు మార్గం ఈ రోడ్డు పై నుండే ప్రయాణం చేయాలి పొద్దున లేవగానే చిన్నపిల్లల స్కూల్ బస్సులు,రెండు గ్రామాల ప్రయాణికులకు ఆర్టీసీ బస్సు, ప్రయాణికులతో ఆటోలు, బైకులు,కార్లు,ట్రాక్టర్లు లారీలు,పెద్దపెద్ద హెవీ లోడ్ తో గ్రానైట్ లారీలు ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో ఎన్ హెచ్,హైవే రోడ్డుకు ఎంత బిజీగా ఉంటుందో నిత్య అంత బిజీగా ఉంటుంది ఈ రోడ్డు ఇలాంటి రోడ్డులో ఈ చిన్న వంతెన ప్రయాణం చేస్తుండగా ఒకవేళ కూలి పోతే మాత్రం భారీగా ప్రాణ నష్టం జరుగుతుందని జయగిరి గ్రామస్తులు, ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు కనుక కాకతీయ కెనాల్ కు సంబంధించిన అధికారులు గానీ రాజకీయ నాయకులు గానీ రోడ్డు రవాణా అధికారులుగానీ తక్షణమే స్పందించి ఈ వంతెనకు పరిష్కార మార్గాలను చూడాలని ప్రయాణికులు తెలియజేస్తున్నారు

## ఆప్తులు కోల్పోవడం బాధాకరం ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్



వేటపాలెం ఫిబ్రవరి 22( జనం రిపోర్టర్) ఆప్తును కోల్పోవడం చాలా బాధాకరమైన విషయమని బాపట్ల తెన్నేటి కృష్ణప్రసాద్ తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని పందిళ్ళపల్లి గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకుడు నక్కల ఆంజనేయులు మృతి విషయం తెలుసుకొని ఆయన కుమారులు ఆర్ ఎస్ సి వరంగల్ ఇంజనీరింగ్ కాలేజీలో విద్య అభ్యసించినటువంటి నక్కల వెంకటరమణారావు పరామర్శించడానికి పందిళ్ళపల్లి లోని ఆయన స్వగృహానికి విచ్చేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ స్థాపించినప్పటి నుంచి నక్కల ఆంజనేయులు స్వగ్రామం పందిళ్ళపల్లి లోనే ఉంటూ అడిగిన అడగక పోయిన ప్రజల సమస్యలు తెలుసుకుని సమస్యను పరిష్కరించి, సాయం చేసే మహోన్నత వ్యక్తి అని తెలిపారు. అనంతరం ఆయన చిత్ర పటానికి పూలమాలతో ఘనంగా నివాళులర్పించి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో నక్కల వెంకట రమణారావు విశ్రాంత పంచాయతీ రాజ్, నక్కల అర్జున్రావు జాతీయ స్థాయి కబడ్డీ కీడ్రాకారులు, యాదవ సంఘం చీరాల నియోజకవర్గ అధ్యక్షుడు గవిని వెంకటరావు గ్రామస్తులు పాల్గొన్నారు.

## యాదగిరి శేఖర్ రావుకు ట్రస్మా మద్దతు



రామడుగు,(జనం రిపోర్టర్ ):రామడుగు మండల కేంద్రంలో శనివారం చొప్పదండి నియోజకవర్గం ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం ట్రస్మా ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావుకు మద్దతుగా పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు మాట్లాడుతూ ప్రస్తుత ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావుకు మద్దతు ప్రకటించి గెలుపు కోసం కష్టపడి పనిచేస్తామని తెలిపారు.. పాఠశాలల సిబ్బందితోపాటు పూర్వ విద్యార్థుల సహకారం మాకు ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి రామడుగు గంగాధర మండలాల ప్రైవేటు పాఠశాలల కరస్పాండెంట్లు జగన్మోహన్ గౌడ్ ఉప్పుల శ్రీనివాస్ లక్ష్మారెడ్డి ఆనంద రెడ్డి అట్ల శ్రీనివాస్ రెడ్డి బేతి భూమయ్య చిప్ప వీరేశం రాజేశం తోట కిరణ్ కనకరాజు రమేష్ యాజమాన్యం సిబ్బంది పాల్గొన్నారు.

## హెూంగార్డు గట్టయ్యపై హత్యయత్నం కేసు నమోదు... గోదావరిఖని ఒకటవ పట్టణ అదనపు సీఐ రవీందర్...



రామగుండం:(జనం రిపోర్టర్ ):రామగుండం:ఫిబ్రవరి 22. తన వివాహేతర సంబంధాన్ని నిలదీసిందనే అక్కసుతో భార్యపై విచక్షణ రహితంగా భర్త దాడి చేసిన సంఘటన పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. రామగుండం కమిషరేట్ లో హెూంగార్డుగా విధులు నిర్వహిస్తున్న గట్టయ్య వేరే మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకొని డబ్బులను విచ్చలవిడిగా ఖర్చు చేస్తూ, ఇంట్లో సాధారణమైన ఖర్చులకు కూడా డబ్బులు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేసే వాడని, ఇదే విషయంపై ఎన్నో సార్లు పెద్దమనుషుల సమక్షంలో పంచాయితీలు జరిగినా, తనలో ఎటువంటి మార్పు రాలేదని, ఇదేంటని అడిగినందుకు భార్య రామలక్ష్మిని నిత్యం శారీరకంగా, మానసికంగా వేధింపులకు గురి చేస్తూ, ఇబ్బందులు పెడుతూ ఉండటంతో ఈ విషయంపై భార్య గట్టయ్యను నిలదీసింది. ఇది మనసులో పెట్టుకొని భార్య రామలక్ష్మిపై తీవ్ర స్థాయిలో దాడి చేసి, గాయపరిచాడు. దీంతో తలకు తీవ్ర గాయం కావడంతో అపస్మారక స్థితిలోకి వెళ్లడంతో వెంటనే స్థానికులు, కుటుంబ సభ్యులు ఆస్పత్రికి తరలించారు. రామలక్ష్మి సోదరుడు ఇచ్చిన పిర్యాదు మేరకు గట్టయ్యపై హత్యాయత్నం కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు గోదావరిఖని ఒకటవ పట్టణ అదనపు సీఐ రవీందర్ తెలిపారు.

## బిసి పొలిటికల్ జెఏసి రంగారెడ్డి జిల్లా అధ్యక్షునిగా గోటూరి రవీందర్ గౌడ్



రంగారెడ్డి జిల్లా(జనం రిపోర్టర్ ): మొయినాబాద్ – జిల్లా ఉపాధ్యక్షులుగా రేనట్ల మల్లేష్ గౌడ్ – చేవెళ్ల నియోజకవర్గ అధ్యక్షునిగా ముత్యాల వినోద్ సాగర్లి– నియామక పత్రాలు అందించిన రాచాల యుగంధర్ గౌడ్బిసి పొలిటికల్ జెఏసి రంగారెడ్డి జిల్లా అధ్యక్షునిగా మొయినాబాద్ మండలం, కనకమామిడి గ్రామానికి చెందిన గోటూరి రవీందర్ గౌడ్ గారిని, జిల్లా ఉపాధ్యక్షులుగా రేనట్ల మల్లేష్ గారిని, చేవెళ్ల నియోజకవర్గ అధ్యక్షునిగా ముత్యాల వినోద్ సాగర్ గారిని నియమిస్తూ రాష్ట్ర చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ గారు ఉత్తర్వులు జారీ చేశారు.ఈమేరకు శనివారం రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలంలో బీసీ పొలిటికల్ యువజన జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు చింతపల్లి సతీష్ గౌడ్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారికి



నియామక పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా రాచాల మాట్లాడుతూ బీసీలను చైతన్యం చేసి బీసీల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తూ, బీసీల రాజ్యాధికారమే లక్ష్యంగా పనిచేయాలన్నారు..త్వరలో జిల్లాలోని అన్ని మండలాల్లో కమిటీలు వేసి రాబోవు పంచాయతీ మరియు స్థానిక సంస్థల ఎన్నికలకు అభ్యర్థులను సిద్ధం చేయాలని సూచించారు.మాపై నమ్మకముంచి బాధ్యతకు అప్పజెప్పిన స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ గారికి, బీసీ పొలిటికల్ యువజన జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు చింతపల్లి సతీష్ గౌడ్ గారికి ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలిపారు.

## కౌశిక్ హరి అక్రమ అరెస్టును నిరసిస్తూ, నిరసన కార్యక్రమం చేపట్టిన- బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు గాలేంకి ప్రసాద్...



రామగుండం(జనం రిపోర్టర్ ):రామగుండం: ఫిబ్రవరి 22.పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం కేంద్రంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు గాలేంకి ప్రసాద్ ఆధ్వర్యంలో.. బి ఆర్ఎస్ పార్టీ నాయకులు కౌశిక్ హరి అక్రమ అరెస్టును నిరసిస్తూ, నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు గాలింకి ప్రసాద్ మాట్లాడుతూ, ఎన్టిపిసి యాష్ ప్లాంట్ లో జరుగుతున్నఅక్రమాలను, అవినీతిని పరిశీలించడానికి వెళుతున్న బి ఆర్ఎస్ పార్టీ నాయకులు కౌశిక్ హరి ని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అక్రమ అరెస్టులు చేయడం సరైనది కాదని, అవినీతి అక్రమాలను పరిశీలించడానికి వెళ్లడం తప్పు కాదని, ప్రశ్నించే గొంతుకలను తొక్కి వేయడానికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇలా పోలీసులను పెట్టి అక్రమ అరెస్టులు చేపించడం సరైనది కాదని, ఇలాంటి అక్రమాలస్టులు ఎన్ని జరిగిన ప్రజలకు అవినీతి జరగకుండా బి ఆర్ఎస్ పార్టీ పక్షాన ముందుకు వెళదామని, ప్రజలకు న్యాయం జరిగే వరకూ ఎల్లప్పుడు అవినీతిని వెలికితీయడానికి బి ఆర్ ఎస్ పార్టీ నాయకుడిగా, కౌశిక్ హరి ముందుకు వెళ్తాడని మీ అక్రమ అరెస్టులతో మమ్మల్ని ఆపలేరని, ఇకముందు ఇలాంటి అక్రమ అరెస్టులు చేపడితే కాంగ్రెస్ పార్టీ కి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాలు రాస్తారోకలు, ధర్నాలు చేయడానికి ముందుకు వెళ్తామని, ఇక ముందైనా ఇలాంటి అక్రమ అరెస్టులు వెంటనే ఆపేయాలని టిఆర్ఎస్ పార్టీ నాయకులు గాలేంకి ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలోగాలేంకి ప్రసాద్, దొబ్బల తిరుపతి, ఒల్లెపు మల్లేష్, ఆంగోతు శంకర్ నాయక్,ప్రశాంత్ గౌడ్, ఆరు ముళ్ళ కుమార్, నక్క రాజయ్య, కిషోర్, దుర్గం శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## సారస్వత నికేతనాన్ని సందర్శించిన న్యాయమూర్తి



వేటపాలెం, ఫిబ్రవరి 22 (జనం రీపోటర్ ): మండలంలోని శతాబ్ద కాల చరిత్ర చరిత్ర గల మహెూన్నత గ్రంథాలయం సారస్వత నికేతనాన్ని శనివారం ఒంగోలు జిల్లా మొబైల్ కోర్టు న్యాయమూర్తి వి ఎస్ రామారావు దంపతులు సందర్శించడం జరిగింది. గ్రంథాలయంలో ఉన్న అత్యంత అపురూపమైన తెలుగు సాహిత్య పుస్తకాలను, తాళపత్ర గ్రంథాలను, మహాత్మా గాంధీ విడిచి వెళ్లిన చేతి కర్రను, 199వ సంవత్సరం నుండి జాగ్రత్త పరిచిన



వార్తా పత్రికలను పరిశీలించారు. ఈ గ్రంథాలయాన్ని సందర్శించడం ఎంతో సంతోషదాయకమని దీనిని నిర్వహిస్తున్న వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## పొన్నూరులో ఫుట్ పాత్ లు ఆక్రమణ.. ప్రజలు ఇక్కట్లు.. పట్టించుకోని అధికారులు..



పొన్నూరు (జనం రిపోర్టర్ ):గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణంలోని చీరాల బస్టాండ్, గుంటూరు బస్టాండ్, రేపల్లె బస్టాండ్, రేపల్లె బస్టాండ్ ఎదురు ప్రధాన ఫుట్పాతులను వ్యాపార వర్గాలు ఆక్రమించి వారి దుకాణాల ముందు రోడ్లపైనే చిన్నచిన్న బడ్డీ కొట్లు అద్దెకిచ్చి ట్రాఫిక్కుకు తీవ్ర అంతరాయం కలిగిస్తున్నారు. ఈ తతంగం సంవత్సరాలుగా పదిలంగా ఉన్న పోలీసు, రెవెన్యూ, మున్సిపల్ అధికారులు చూసి చూడనట్లు



వ్యవహరించటంతో నిత్యం రద్దీగా ఉండే ఈ ప్రాంతాలలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. వ్యాపార దుకాణం వద్దకు వెళ్లి ద్విచక్ర వాహనాలు పార్కు చేయాలంటే వీలు లేకుండా అంతరాయం కలిగిస్తున్నారు. గతంలో కమీషనర్ గా చేసిన రాధారెడ్డి ఫుట్ పాత్ ల ఆక్రమణలను నివారించి ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించారు. ప్రస్తుత అధికారులు ఆ దిశగా చర్యలు చేపట్టకపోవడంతో ఉదయం ,సాయంత్రం వేళ పట్టణంలో ఆక్రమణల చెరలో ప్రజలతో పాటు ద్విచక్ర వాహనదారులు అల్లాడుతున్నారు. వేలాది రూపాయలు బడ్డీ కోట్లు అద్దెకిస్తూ ట్రాఫిక్కుకు అంతరాయం కలిగిస్తున్న వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని ద్విచక్ర వాహనదారులతో పాటు పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## గ్యాస్ ఆఫీస్ ని ఆకస్మిక తనిఖీ చేసిన డి ఎస్ ఓ జగన్మోహన్ రావు



శింగనమల నియోజకవర్గం / నార్పల ఫిబ్రవరి 22(జనం న్యూస్) మండల కేంద్రంలో గల భారత్ గ్యాస్ ఏజెన్సీ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ మరియు జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ ఆదేశాల మేరకు డీఎస్ఓ జగన్మోహన్ రావు ఆకస్మిక తనిఖీ చేసారు. తనిఖీలో ఆయన వెంట మండల పౌరసరఫరాల డిప్యూటీ తహసిల్దార్ చంద్రకళ పాల్గొన్నారు. తనిఖీలో భాగంగా పలు రికార్డులను తిరగేశారు. డీఎస్ఓ జగన్మోహన్ రావు మీడియాతో ఐ వి ఆర్ కాల్ ద్వారా కొంతమంది గ్యాస్ వినియోగదారులకు ఫోన్ చేసి గ్యాస్ అందిస్తున్న డెలివరీ బాయ్స్ కి డబ్బులు ఎంత చెల్లిస్తున్నారనేది కనుగొన్నామని తెలిపారు. మొత్తం 14 మంది గ్యాస్ వినియోగదారులకు ఫోన్ చేశామని అందులో 9 మంది డెలివరీ బాయ్స్ అదనపు చార్జీ వసూలు చేశారని తెలపగా, ఇద్దరు మాత్రం బిల్లు మీద ఉన్న ధరను మాత్రమే చెల్లించామని తెలిపారు. మిగిలిన ముగ్గురు ఫోన్లు అందుబాటులోకి రాలేదన్నారు. ఏ ఒక్కరూ కూడా గ్యాస్ డెలివరీ బాయ్స్ కి గ్యాస్ బిల్లు మీద ఉన్న ధరను మాత్రమే చెల్లించాలని,అదనపు చార్జీలు ఇవ్వద్దని, ఒకవేళ అదనపు చార్జీలు వసూలు చేసినట్లయితే సంబంధిత పౌరసరఫరాల డిప్యూటీ తహసిల్దార్ కు ఫిర్యాదు చేయమని లేకపోతే 1967 కి ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చని ప్రజలకు సూచించారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికకు భారీ స్పందన



చీరాల ఫిబ్రవరి 22( జనం రిపోర్టర్ ) నియోజకవర్గంలోని ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు తెలుగుదేశం పార్టీ ఏర్పాటు చేసిన ప్రజా దర్బార్కు అర్జీదారులు భారీగా హాజరయ్యారు. స్థానిక ఎమ్మెల్యే ఎం.ఎం. కొండయ్య ప్రజల నుంచి వినతిపత్రాలను స్వీకరించి, వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ప్రత్యేకంగా పింఛన్ లు హౌసింగ్ నివాస



స్థలాలు, రోడ్లు, డ్రైనేజీలు, అభివృద్ధి కార్యక్రమాలు వంటి సమస్యలపై వచ్చిన అర్జీలను స్వీకరించారు. ప్రజల సమస్యల పరిష్కారమే టిడిపి ప్రభుత్వ ధ్యేయం అని ఎమ్మెల్యే కొండయ్య పేర్కొన్నారు. స్వీకరించిన అన్ని అర్జీలను తొందరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు.ఈ ప్రజా దర్బార్కు ప్రజలు విపరీతంగా స్పందించి, అధిక సంఖ్యలో అర్జీలు సమర్పించారు.

## ఇన్చార్జి ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన ట్రైనీ డీఎస్పీ కె. మానస



మొగల్తూరు ఫిబ్రవరి 22 జనం రిపోర్టర్: డీఎస్పీ శిక్షణ లో భాగంగా ట్రైని డి.ఎస్.పి డాక్టర్ కే మానస శనివారం మొగల్తూరు పోలీస్ స్టేషన్ ఇంచార్జ్ ఎస్సైగా బాధ్యతలు స్వీకరించినారు. ఈ సందర్భంగా మొగల్తూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆయా కేసుల వివరాలను రూరల్ సీఐ దుర్గాప్రసాద్ ,ఎస్సై జి వాసులను అడిగి మొగల్తూరు పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసులు అనుసరిస్తున్న విధి విధానాలను ఆమె అధ్యయనం చేశారు.

## ఎన్ఎస్ఐసి -2025 ఛాంపియన్ గా గొబ్బిళ్ళ అక్షర స్కూల్ విద్యార్థినిలు

### వరుసగా రెండవసారి విజేత

### మెంటర్ వరప్రసాద్ ను అభినందించిన యాజమాన్యం






నందలూరు, (జనం రిపోర్టర్ ):నేషనల్ స్టూడెంట్ ఇన్నోవేషన్ చాలెంజ్ (ఎన్.ఎస్.ఐ.సి) 2025 సీజన్ 8 లో భాగంగా ఈనెల 20 వ తేదీ బెంగళూరులో జరిగిన ఫైనల్స్ లో గొబ్బిళ్ళ అక్షర స్కూల్ విద్యార్థులు ఎన్. లక్ష్మీ చైతన్య, ఎస్. జైనబ్ లు 14 పైగా రాష్ట్రాల విద్యార్థులతో పోటీపడి మొదటి బహుమతి గోల్డ్ మెడల్, క్యాష్ రివార్డ్ గెలుచుకున్నారని గొబ్బిళ్ళ అక్షర స్కూల్ చైర్మన్ గొబ్బిళ్ళ త్రినాధ్, కరస్పాండెంట్ గొబ్బిళ్ళ శ్రీనాథ్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ విద్యాలోక ఆధ్వర్యంలో ఎల్ టి ఐ మైండ్ ట్రీ వారి సహకారంతో ప్రతిష్టాత్మకంగా జరిగిన ఫైనల్ లో నందలూరు లాంటి చిన్న గ్రామం నుండి జాతీయస్థాయి వేదికపై గొబ్బిళ్ళ స్టూడెంట్స్ తమ అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి ఆల్ ఇండియా నెంబర్ వన్ ర్యాంకు సాధించడం మన గ్రామ ప్రజలకే కాకుండా మన ఆంధ్రప్రదేశ్ కు గర్వకారణం అని అన్నారు. గత నాలుగు నెలల పాటు వివిధ దశలలో సాగిన ఎన్ఎస్ఐసి- 2025 ప్రయాణంలో పిల్లలకు శిక్షణ ఇచ్చి వారి విజయంలో ప్రధాన భూమిక పోషించిన మెంటర్ వరప్రసాద్ ను అభినందించారు. స్కూల్ ఉపాధ్యాయులు విజేతలకు అభినందనలు తెలియజేశారు.




## నేపాల్ క్రికెట్ జట్టును క్లీన్ స్విప్ చేసిన భారత జట్టు అంతర్జాతీయ దివ్యాంగుల క్రికెట్లో రాణించిన శివకోటి అద్భుత ప్రదర్శనతో ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్ గా ఎంపిక



నందలూరు, (జనం రిపోర్టర్ ):ఇండో- నేపాల్ అంతర్జాతీయ దివ్యాంగుల క్రికెట్ లో భాగంగా నేపాల్ లో జరిగిన టీ- 20 క్రికెట్ మ్యాచ్ లో భారత జట్టు తరపున పాల్గొన్న నందలూరు కు చెందిన అలుసూరి శివకోటి రాణించి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఈ సందర్భంగా శనివారం శివకోటి మాట్లాడుతూ మూడు మ్యాచ్ ల స్నేహపూర్వక టి -20 సిరీస్ లో భాగంగా నేపాల్ జట్టును భారత్ 3-0 తో జట్టు క్లీన్ స్వీప్ చేయడం జరిగిందని అన్నారు. తాను భారత్ జట్టుకు కెప్టెన్ గా వ్యవహరించినట్లు తెలిపారు.మూడు మ్యాచ్ లలో 72 పరుగులు చేసి, 11 వికెట్లు తీసి ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్ గా ఎంపిక అయ్యానని అన్నారు.ఫిబ్రవరి 14 నుండి 20 వ తేదీ వరకు బోర్డ్ ఆఫ్ డిసేబుల్డ్ క్రికెట్ ఇండియా వారి ఆధ్వర్యంలో నేపాల్ లో క్రికెట్ మ్యాచ్ లు జరిగాయని అన్నారు. చివరి మ్యాచ్ లో కెప్టెన్ గా అవకాశాన్ని కూడా అందిపుచ్చుకొని అద్భుతమైన కెప్టెన్సీ తో భారత్ జట్టును ముందుండి నడిపించి విజయ తీరాలకు చేర్చానన్నాడు.నందలూరు మండలం యొక్క కీర్తి ప్రతిష్టతలను దేశం గర్వించే విధంగా నలువైపులా




చాటుతున్నానన్నాడు.తన యొక్క క్రీడా జీవితంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని ఇంత స్థాయికి రావడానికి సహకరించిన మండల వాసులందరికీ, ప్రజా ప్రతినిధులందరికీ పేరు పేరున హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలియజేసాడు.భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదుగుతానని ఆత్మవిశ్వాసంతో ఆశాభావం వ్యక్తం చేశాడు.తనకు శిక్షణ ఇచ్చి మేలుకువలు నేర్పిన క్రికెట్ కోచ్ లందరికీ, బోర్డ్ ఆఫ్ డిసేబుల్డ్ క్రికెట్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా వారికి, ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ వారికి, కడప డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్ వారికి, నందలూరు సబ్ సెంటర్ క్రికెట్ అసోసియేషన్ వారికి పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశాడు.

జనం
రిపోర్టర్ తెలుగు దినపత్రిక
ఆదివారం - 23 -ఫిబ్రవరి-2025

## మహా శివరాత్రి ఉత్సవాలకు ముస్తాబైన అంతారం తాండలోని భూకైలాస్ దేవాలయం వ్యవస్థాపకులు వాసు పవర్ నాయక్, శంకర్ పవర్ నాయక్ తెలిపారు..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి(జనం రిపోర్టర్ ): తాండూర్ మున్సిపల్ పట్టణంలోనిఅంతారం తాండలోని భూ కైలాస్ దేవాలయం శివరాత్రి పురస్కరించుకొని ఈనెల 24 నుంచి 28వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలుఅన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్న భూకైలాస్ వ్యవస్థాపకులు వాసు పవర్ నాయక్ తాండూరురూరల్, మేజర్ న్యూస్: వికారాబాద్ జిల్లాలో ప్రసిద్ధిగాంచిన భూకైలాస్ ద్వాదశ జ్యోతిర్లింగం దేవాలయం తాండూరు మండలం అంతారం తండాలోని అద్భుతంగా తీర్చిదిద్దిన భూ కైలాస్ దేవాలయం స్వర్గ ధామంగా విరజిల్లుతుంది. ఈనెల 24వ తేదీన జరిగే మహాశివరాత్రికి ఇక్కడ బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించడం జరగుతుందని భూకైలాస్ వ్యవస్థాపకులు వాసుపవార్ నాయక్, శంకర్ పవర్ నాయక్ తెలిపారు. ప్రస్తుతం గత నెల రోజులుగా దేవాలయ ప్రాంగణంలో వాసుపవార్ నాయక్ అక్కడే ఉంటూ నూతనంగా 18శక్తిపీఠాలు, నవగ్రహాల ప్రతిష్టాపన, శనైశ్చర, రేణుకా ఎల్లమ్మ విగ్రహాలు, కోనేరులో బుద్ధుని విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. శివరాత్రిని పురస్కరించుకుని ప్రత్యేక కార్యక్రమాలకు ఏర్పాట్లు చేశారు. ఈనెల 24 న గణపతిపూజ, 25న గౌరిపూజ, గంగపూజ, యాగశాల ప్రవేశం, మంటపారాధన, ధ్వజారోహణం, అగ్నిప్రజ్వలన, గణపతిహోమం, 26న ఉదయం ద్వాదశ జ్యోతిర్లింగాలకు రుద్రాభిషేకం, భవానీమాత ఆలయంలో కుంకుమార్చన, రుద్రహోమం, పల్లకివాసే, బోనాల , అగ్నిగుండం, అభిషేకం, 27న దేవాలయ ప్రాంగణంలో దేవతామూర్తులతో పల్లకిసేవా, శివపార్వతుల కల్యాణం, పూర్ణాహుతి, తీర్థ ప్రసాదాల పంపిణీ, ముగింపు కార్యక్రమాల్లో భాగంగా అమ్మవారికి నైవేద్యాలు, తీర్థ ప్రసాదాలతో అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆలయ వ్యవస్థాపకులు వాసుపవార్ నాయక్ తెలిపారు.

## గురుకులంలో సమస్యల వెల్లువ
## టాయిలెట్లు అపరిశుభ్రంగా ఉండడంతో మంత్రి ఆగ్రహం
### సిబ్బంది సమన్వయ లోపంతో శానిటేషన్ అద్వాన్నం
### గురుకుల బాలికల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన మంత్రి డోల
### విద్యార్థులతో ముఖాముఖి.. సమస్యల పరిష్కారానికి చర్యలు

రేపల్లె (జనం రిపోర్టర్ ):డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాల మరియు కళాశాలలో పారిశుధ్యం అధ్వాగా ఉండటం పట్ల రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోల బాల వీరాంజనేయ స్వామి ఆగ్రహం వ్యక్తం చేశారు. పట్టణంలోని రెండవ వార్డులో ఉన్న గురుకుల బాలికల పాఠశాలను శనివారం మంత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల హాస్టల్ పరిసరాలు, టాయిలెట్లు అపరిశుభ్రంగా ఉండడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆరో ప్లాంట్ చెడిపోవడంతో తాగునీటికి ఇబ్బందులు పడుతున్నామని విద్యార్థులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. కనీసం స్నానాలకు టాయిలెట్లకు వెళ్లేందుకు కూడా నీటి సప్లై లేకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నామని మంత్రికి చెప్పారు. తగినంత నీటి సౌకర్యాలు లేకపోవడం వలన బకెట్ల ద్వారా క్రింద నుంచి నీళ్ళు మోసుకొని పైకి వెళ్లాల్సి వస్తుందని ఆవేదన చెందారు. దీంతో మంత్రి సమస్యలు పరిష్కరిస్తామని విద్యార్థులకు చెప్పారు. ఈ మేరకు విద్యార్థులతో మంత్రి స్వయంగా మాట్లాడారు విద్యాబోధన ఎలా ఉందని అడిగారు, హాస్టల్లో అందుతున్న వైద్య సదుపాయాలను తెలుసుకున్నారు. కొన్ని టాయిలెట్లు మూసి ఉండటాన్ని గమనించి ఎందుకు మూసివేసారని అడిగారు. మెనూ ప్రకారం భోజనం అందుతుందా లేదా ఎలా ఉందని అడిగారు. విద్యార్థులు హాస్టల్ కి సంబంధించి పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. దీంతో బాత్రూములు, వంటశాల అపరిశుభ్రంగా ఉండడంతో సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేసి వెంటనే శుభ్రపరచాలని ఆదేశించారు. విద్యార్థులతో వ్యక్తిగతంగా మాట్లాడి పాఠశాలలో అందుతున్న సౌకర్యాలు, విద్యా బోధన తాగునీటి సప్లై తదితర అంశాలపై ముచ్చటించారు. అనారోగ్యానికి గురైన బాలిక ను దగ్గరికి తీసుకొని ఆ నారోగ్యానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు అనంతరం ఏర్పాటుచసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో శానిటేషన్ అధ్వానంగా ఉందన్నారు. సిబ్బంది మధ్య సమన్వయ లోపంతో పారిశుధ్య సమస్య ఉత్పన్నమైందని తెలిపారు. ప్రిన్సిపల్ పర్యవేక్షణ లోపం కనిపిస్తుందన్నారు. ప్రధానంగా హాస్టల్లో ఉన్న నీటి సమస్యను పరిష్కరించేందుకు 10 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. తాగునీటికి కొత్త ఆరోఓ ప్లాంట్ ను ఏర్పాటు చేస్తామని విద్యార్థులకు మాటిచ్చారు. శానిటేషన్ ఆరోగ్య సమస్యలు పై ప్రత్యేక శ్రద్ధతో బాధ్యతాయుతంగా పనిచేయాలని సిబ్బందిని ఆదేశించారు. గత ప్రభుత్వం మెయింటెనెన్స్ ఖర్చులు ఇవ్వకపోవడం వలన సాంఘిక సంక్షేమ హాస్టల్స్ లో సమస్యలు ఉన్నాయని తెలిపారు. బాధ్యత రాహిత్యంగా వ్యవహరించిన ప్రిన్సిపల్ పై శాఖపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి సోదరులు అనగాని శివప్రసాద్, మంత్రి వ్యక్తిగత సహాయకులు ధర్మతేజ, కళాశాల ప్రిన్సిపల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఓటమి భయం తో ప్రతిపక్షాలు విష ప్రచారం
## ఫీజు రియంబర్స్మెంట్ బకాయిల విడుదలకు కృషి
## కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి



మెదక్,(జనం రిపోర్టర్ ):బీఆర్ఎస్ హయాంలో బకాయిపడ్డ ఫీజు రీయంబర్స్మెంట్ నిధుల విడుదలకు చర్యలు తీసుకుంటామన్నారు.హాస్టల్ విద్యార్థులకు మెస్, డైట్ చార్జీలు పెంచామన్నారు.విధ్య, ఉద్యోగ, ఉపాధి, సంక్షిమం, అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. ఈ నెల 27 జరిగే కరీంనగర్, మెదక్, నిజామా బాద్, ఆదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి పట్ట భద్రులను కోరారు. శనివారం మెదక్ , సంగారెడ్డి, జహీరాబాద్, నారాయణఖేడ్ నియోజకవర్గం లో విస్తృతంగా పర్యటించి కాంగ్రెస్ శ్రేణులు పట్టబద్రులతో మంత్రులు దామోదర రాజనర్సింహ, కొండ సురేఖతో కలిసి కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ శ్రేణులు తన గెలుపుకు కృషి చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన పనులను వివరిస్తూ ప్రణాళికా బద్ధంగా ప్రచారం నిర్వహించాలని,నాయకులు, కార్యకర్తలు సమన్వయం తో కలిసికట్టుగా పనిచేయాలని సూచిం చారు. పట్టభద్రులు ఓటింగ్ విధానంపై వివరించాలని, మండలాల వారీగా పార్టీ శ్రేణులకు అవగాహణ సమావేశాలు ఏర్పాటు చేస్తామని చెప్పారు. గెలుపే లక్ష్యంగా ప్రతీ ఒక్కరూ కష్టపడి పని చేసి తమ సత్తా చాటాలని కోరారు...పట్టభద్రులు తనకు మొదటి ప్రాధాన్యతఓటు వేసి గెలిపిస్తె , నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తానని కాంగ్రెస్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి తెలిపారు. ఇప్పటి వరకు తమ విద్యాసంస్థలు ద్వారా ఎందరో పేద విద్యార్థులకు చదువులు అందించామని, రానున్న రోజుల్లో పేద విద్యార్థులకు రాయితీ కల్పిస్తానని హామీ ఇచ్చాడు. తనపై సోషల్ మీడియాలో వస్తున్న అసత్య ప్రచారాలను ఖండించా రు. దాదాపు 5 వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని చెప్పారు. గిట్టని వాళ్ళు చేసే అసత్య ఆరోపణలు పట్టభద్రులు నమ్మొద్దని పేర్కొన్నారు..రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో విద్యావేత్తకు పారిశ్రామికవేత్త కు పోటీ నడుస్తుందని నోట్ల కట్టలతో వస్తున్న పారిశ్రామికవేత్తకు పట్టభద్రులంతా ఓట్లతో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు... గత 34 సంవత్సరాలుగా తన విద్యా సంస్థల్లో నాణ్యమైన క్రమశిక్షణతో కూడిన విద్యనాంధిస్తూ అన్ని వర్గాల ప్రజలతో సత్సంబంధాలు..కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు. ఉద్యోగ నిరుద్యోగ పట్టభద్రుల సమస్యల పట్ల అవగాహన ఉన్న తనకు తనపై నమ్మకంతో కాంగ్రెస్ పార్టీ తన అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసిందని.. అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేసేందుకు తాను రాజకీయాల్లోకి వచ్చానని పేర్కొన్నారు.. తన ప్రత్యర్థులు ఓటమి భయంతో సోషల్ మీడియా ద్వారా కోట్లు వెచ్చించి తనపై విష ప్రచారం చేస్తున్నారని..అన్నారు.. తాను ఎమ్మెల్సీగా గెలిచి విద్యాసంస్థలు యూనివర్సిటీలు ఏర్పాటు చేస్తానని తన ప్రతిపక్షాలు తనపై అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని ఉమ్మడి నాలుగు జిల్లాల పరిధిలో ఒక్క విద్య సంస్థ ను కూడా నెలకొల్పేది లేదని వెల్లడించారు.. నాలుగు జిల్లాల పరిధిలో ఎన్ ఎస్ యు ఐ , యూత్ కాంగ్రెస్, సోషల్ మీడియా చాలా చురుకుగా పనిచేస్తుందని ఇప్పటికే అన్ని వర్గాల ప్రజలు, వివిధ సంఘాలు స్వచ్ఛందంగామద్దతు ఇస్తున్నట్లు వెల్లడించారు.. ఈ కార్యక్రమం లో మంత్రులు కొండా సురేఖ, దామోదర రాజనర్సింహ, టీజీ ఐఐసీ చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి తదితరులు పాల్గొన్నారు





## వైసిపి సోషల్ మీడియా పోస్టులపై జనసైనికుల ఫిర్యాదు




రేపల్లె , (జనం రిపోర్టర్ ):వైసిపి సోషల్ మీడియా విచ్చలవిడితనంతో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కుటుంబ సభ్యులపై అనుచిత పోస్టులు పెట్టిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జనసేన పట్టణ అధ్యక్షులు రాసంశెట్టి మహేష్ డిమాండ్ చేశారు. వైసీపీ సోషల్ మీడియా పై పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి సోషల్ మీడియా దుర్మార్గంగా, విషపూరితంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. భారతదేశ హైందవ హైందవ సోదరులంతా మహా కుంభమేళ సందర్భంగా పవిత్ర స్నానాలు ఆచరిస్తుంటే వాటిని సైతం కామెంట్లు చేస్తూ పోస్టులు పెట్టటం దుర్మార్గమన్నారు. ఇటీవల డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తన కుటుంబంతో పుణ్యస్నానాలు ఆచరిస్తే, ఆ ఫోటోలను మార్ఫింగ్ చేసి మత విద్వేషాలు, కుల విభేదాలు రెచ్చగొట్టే విధంగా వైసిపి సోషల్ మీడియా పోస్టులు పెట్టడాన్ని తీవ్రంగా ఖండించారు. సోషల్ మీడియా పోస్టుల్లో అవయవాలను దారుణంగా ఎడిట్ చేసి ప్రజల మధ్య గొడవలు సృష్టించేలా వ్యవహరించడాన్ని తప్పుపట్టారు. వైసిపి నాయకుల ప్రవర్తన తీరు జుగుప్సాకరంగా ఉందని విమర్శించారు. ఎక్కడ విమర్శలు చెయ్యాలో, ఎక్కడ ఏ పోస్టులు పెట్టాలో తెలియకుండా వైసిపి శ్రేణులు రాక్షసానందం పొందుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జనసేన పార్టీ సంస్కారానికి మారుపేరుగా ఉందని సంస్కృతి సాంప్రదాయాలను గౌరవించి హైందవ సోదరులు పవిత్రంగా ఆచరించే పుణ్యస్నానాలను ఆచరించటాన్న తప్పుగా పోస్టులు పెట్టటం పట్ల అసహనం వ్యక్తం చేశారు. ఆనాడు రాష్ట్ర ప్రజలు జగన్మోహన్ రెడ్డికి 151 యొక్క సీట్లతో గెలిపించారని అయితే వైసీపీ శ్రేణులు అనుసరిస్తున్న వైఖరి, వ్యక్తిగత దూషణలు, కుటుంబ సభ్యులను అవమానించడం అసభ్య పదజాలంతో తిట్టటం లాంటి కారణాలతో రాష్ట్ర ప్రజలు అసహ్యించుకొని 11 సీట్లకు పరిమితం చేసిన ఇంకా బుద్ధి రాలేదని విమర్శించారు. ఇప్పటికైనా వైసిపి సోషల్ మీడియా తమ ప్రవర్తన తీరును మార్చుకోవాలని సూచించారు. అసభ్యంగా పోస్టులు పెట్టిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు మలిశెట్టి సాయి, రాజు గురుబ్రహ్మేశ్వరరావు అక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## చట్ట వ్యతిరేక కార్యకలాపాలను కట్టడి చేసేందుకే పల్లెనిద్ర



వేటపాలెం (జనం రిపోర్టర్ ):: చట్ట వ్యతిరేక కార్యకలాపాలను కట్టడి చేసేందుకే పల్లెనిద్ర కార్యక్రమమని చీరల గ్రామీణ సీఐ పి శేషగిరిరావు తెలిపారు. మండల పరిధిలోని దేశాయిపేట పంచాయితీ ఎస్సీ కాలనీ లో పల్లెనిద్ర కార్యక్రమంలో చీరాల గ్రామీణ సీఐ పి శేషగిరిరావు పాల్గొన్నారు. ప్రజలతో ప్రత్యేకంగా సమావేశమై ప్రస్తుత సమాజంలో జరుగుతున్న నేరాల గురించి అవగాహన కల్పించి ఆ ప్రాంతంలో నివాసముండే చెడు నడత కలిగిన వ్యక్తులు యొక్క సమాచారాన్ని ప్రజల నుండి సేకరించారు. సీఐ మాట్లాడుతూ స్థానికంగా ఉన్న ప్రజల యొక్క సమస్యలను స్వయంగా తెలుసుకునేందుకు ప్రస్తుత సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాల గురించి, రోడ్డు భద్రతా నియమాల గురించి, హెల్మెట్ యొక్క ఆవశ్యకత గురించి ప్రజలకు అవగాహన కల్పించడంతోపాటు స్థానికంగా జరుగుతున్న చట్ట వ్యతిరేక కార్యకలాపాల గురించిన సమాచారాన్ని తెలుసుకునేందుకు పల్లెనిద్ర కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. స్థానికంగా ఉన్న



సమస్యలను దృష్టికి తీసుకొని వస్తే వాటిని చట్ట పరిధిలో పరిష్కరించడానికి కృషి చేస్తామని తెలిపారు. అసాంఘిక చట్ట వ్యతిరేకకార్యకలాపాలకు పాల్పడే అవకాశం ఉన్న వారి గురించిన సమాచారం తెలపాలని సూచించారు. చట్ట వ్యతిరేక అసాంఘిక కార్యకలాపాలను కట్టడి చేసేందుకు ప్రజలు తమ వంతు సహాయ సహకారాలు పోలీస్ శాఖకు అందించాలని కోరారు. ప్రస్తుత సమాజంలో సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. సైబర్ నేరాలు జరుగుతున్న తీరును గురించి ప్రజలకు అవగాహన కల్పించి వారిలో చెతన్యం తీసుకువచ్చే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని వినియోగించుకోవడం జరుగుతుందన్నారు. ద్విచక్రవాహనాలపై ప్రయాణించే ప్రతి ఒక్కరు హెల్మెట్ దరించాలన్నారు. ఇటీవల జరిగిన అనేక రోడ్డు ప్రమాదాలలో ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే వారే ఎక్కువ శాతం మృత్యువాత పడుతున్నారన్నారు. దీనికి ప్రధాన కారణం వారు హెల్మెట్ దరించకపోవడమేనన్నారు. హెల్మెట్ ధరిస్తే తల మెడ భాగాలకు రక్షణ కల్పిస్తుందన్నారు. తద్వారా ప్రాణాపాయం నుంచి బయటపడే అవకాశం ఉంటుందని తెలియజేశారు. కార్యక్రమంలో వేటపాలెం ఎస్సై మీసాల వెంకటేశ్వర్లు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## దూసరపాము పంచాయితీలో సర్పంచ్ చీడి శివ ఆధ్వర్యంలో వీధిలైట్లు ఏర్పాటు



రాజవొమ్మంగి,(జనం రిపోర్టర్ ):అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలంలోని దూసరపాము పంచాయతీ సుబ్బంపాడు,ఎర్రంపాడు,దూసరపాము గ్రామాలలో యుద్ధ ప్రాతిపదికన ప్రజల సౌకర్యార్థం వీధిలైట్లు ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ చీడి శివ శనివారం విలేకరులకు తెలిపారు.పంచాయతీలో ప్రతి గ్రామంలోను విద్యుత్ సమస్య లేకుండా చర్యలు చేపడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కలవపల్లి రాంబాబు,మంతిన ముసలయ్య తదితరులు పాల్గొన్నారు.

## జడ్పీ బాలికోనత పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు



వేటపాలెం, ఫిబ్రవరి 22 (జనం రీపోటర్ ): మండల పరిధి లోని వేటపాలెం జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు, వార్షికోత్సవ వేడుకలు శనివారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి ఫణి సత్యనారాయణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి మంచి విజయాలు సాధించాలన్నారు. అలాగే 10వ తరగతి విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలు ప్రారంభం కాబోతునందున సమయపాలనతో చదివి ఉత్తమ విజయాలు పాఠశాలకు మంచి పేరు అందించాలన్నారు. విద్యార్థిని విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలను, డ్యాన్సులు, వివిధ వేషధారణలతో నాటకాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలొ బిబిహెచ్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ బాలసుబ్రమణ్యం, రిటైర్డ్ హెడ్ మాస్టర్ పి దుర్గాప్రసాద్, గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ నారాయణస్వామి, డాక్టర్ శివరామకృష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీ వెంకయ్య స్వామి గుడి నిర్వాహకుల సహకారంతో నిరుపేదలకు భోజనం పంపిణీ



పొదిలి (జనం రిపోర్టర్ ):దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నారు ఈ కార్యక్రమంలో భాగంగా నిరుపేదలకు చేదోడు అందేలా మేము సైతం అనే కార్యక్రమం ప్రారంభించారు మేము సైతం అనే కార్యక్రమంలో ఫుడ్ కలెక్షన్ మరియు బట్టలు పంపిణీ చేస్తూ వస్తున్నారు. ఈ ఫుడ్ కలెక్షన్ లో భాగంగా పొదిలికి చెందిన శ్రీ వెంకయ్య స్వామి గుడి నిర్వాహకులు మిగిలితేనే కాదు ప్రతి శనివారం స్వయంగా మేమే వండిఇస్తామని ఫౌండర్ కి మాట ఇవ్వడం జరిగింది ప్రతి శనివారం లాగానే ఈరోజు కూడా దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ వారికి మంచి భోజనాన్ని అందజేయడం జరిగింది ఈ భోజనాన్ని ఫౌండర్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు ఆంజనేయులు మరియు రాధ చేతుల మీదుగా పొదిలి కాలేజీలోని శ్రీపతి నగర్ లో నివసిస్తున్న అనేకమంది నిరుపేదలకు పంపిణీ ఇవ్వడం జరిగింది. ఈ భోజనం అందుకున్న నిరుపేదలు భోజనం అందించిన వారు చల్లంగా ఉండాలని దీవించడం జరిగింది. దీని సందర్భంగా ఫౌండర్ నరసింహారావు మాట్లాడుతూ మిగతావారు కూడా మీ వంతు సహాయంగా నెలకు ఒక్కసారైనా నిరుపేదలకు యాచకులకు భోజనం వసతి కల్పించాలని అన్నం పరబ్రహ్మ స్వరూపం కనుక మీరు పెట్టే ప్రతి మెతుకు దేవునికి చెందుతుందని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఫౌండర్ నరసింహారావు మరియు రాధా, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు

## నాయమూర్తి కలిసిన నవ్యంధ్రప్రదేశ్ దివ్యాగ నాయకులు షేక్ కాలేషా



వేటపాలెం ఫిబ్రవరి 22 (జనం రీపోటర్ ) మండల పరిధి లోని సారస్వతానికేతాన్ గ్రంథాలయానికి విచ్చేసిన ఒంగోలు మొబైల్ కోర్టు న్యాయమూర్తి వి. ఎస్ రామారావు కలిసి జాతీయ దివ్యాంగుల హక్కుల చట్టం 2016 పోస్టర్ పుస్తకాన్ని అందించి దివ్యాంగుల హక్కులను కాపాడాలని న్యాయస్థానాలు అండగా నిలవాలని దివ్యాంగుల లిఆత్మగౌరవాన్ని కాపాడే విధంగా చర్యలు తీసుకోవాలని కోరిన నవ్యాంధ్ర వికలాంగుల హక్కుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు షేక్. కాలేషా కోరారు.

## యెక్కంటి కొండారెడ్డికి ఘననివాళులర్పించిన శాసనసభ్యులు కృష్ణప్రసాదు

ఎన్టీఆర్ జిల్లా,మండలంలోని వెంకటాపురం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు కేసన వెంకటేశ్వరరెడ్డి మావయ్య యెక్కంటి కొండారెడ్డి ఇటీవల మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు వెంకటాపురంలోని వారి నివాసానికి శనివారం వెళ్లారు. కొండారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్ధించారు. వెంకటేశ్వరరెడ్డి ని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎన్డీఏ కూటమి నాయకులు, సుఖవాసి శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## నిరంతర పోరాట యోధునికి నివాళులు

అమలాపురం నిరంతర పోరాట యోధుడు అంబేద్కర్ నేషనల్ ఫెలోషిప్ మరియు ఆంధ్ర శ్రీ వార్డు గ్రహిత పచ్చిమాల బాబ్జీ మృతి సామజికంగా తీరని లోటని ఉప్పలగుప్తం తహసీలు దారు వాసా దివాకర్ అమలాపురం తహసీలు దారు అశోక్ ప్రసాద్ అన్నారు. వారిరువురు బాబ్జీ చిత్ర పటానికి పూలమాల లు వేసి నివాళుల ర్పించారు. ఆయన కుటుంబ సభ్యలకు ప్రగాడ సంతాపాన్ని తెలియ జేసారు.

## అల్లూరి సీతారామరాజు విగ్రహానికి నేషనల్ హైవే 516 గ్రహణం
### కూలీలను పెట్టి విగ్రహాన్ని భద్రంగా తీయిస్తున్న జెడ్పిటిసి పోతురాజు బాలయ్య .

చింతపల్లి చింతపల్లి హనుమాన్ జంక్షన్ కూడలిలో ఉన్న విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు విగ్రహం మాజీ శాసనసభ్యులు కీ.శే.గౌరవ శ్రీ గొడ్డేటీ దేముడు గారి హయాంలో స్థాపించడం జరిగింది.అయితే ఈమధ్య కాలంలో జాతీయ రహదారి 516 హనుమాన్ జంక్షన్ మీదుగా వెళ్ళడం వలన రోడ్డు విస్తరణ లో బాగం గా విగ్రహం కూడా పోతుంది. అది తెలిసి చింతపల్లి జడ్పిటిసి పోతురాజు బాలయ్య అల్లూరి సీతారామరాజు విగ్రహానికి కూలీలు పెట్టి అక్కడ ఉన్న విగ్రహానికి తీసి మరోచోటకు పెట్టుటకు ఏర్పాట్లు చేస్తున్నారునేషనల్ హైవే వారు నష్టపరిహారం కింద అల్లూరి సీతారామరాజు యువజన సంఘం కొయ్యూరు వారి బ్యాంకు అకౌంట్ లో కొంత సొమ్ము జమచేసారనీ ఆ సంఘ అధ్యక్షులు శ్రీమతి శ్యామల వరలక్ష్మి గారు చెప్పారనీ అయితే ఎంత సొమ్ము జమ చేసారో తెలియదు అని అన్నారు.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, Printed at M/S MARPU PUBLICATION,# /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI: APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com